నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం అక్టోబర్ 31, 2024




నవంబర్ 29,30న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు : జిల్లా కార్యదర్శి రంగయ్య

నవతెలంగాణ-నర్సంపేట

నవంబర్ 29,30న నర్సంపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కోరారు. బుధవారం ఐఎంఏ హాల్‌లో పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభల ఆహ్వాన సన్నాహ సభలో రంగయ్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమన్నారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల పేరిట విద్వేషాలను రెచ్చగొడుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం సీపీఐ(ఎం) మహాసభలు భవిష్యత్ పోరాటాలకు మార్గం చూపుతుందని జయప్రదం చేయాలని కోరారు. ఇందుకు ఆహ్వాన సంఘం కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా చింతమల్ల రంగయ్య, అధ్యక్షులుగా ఈసంపెల్లి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూక్య సమ్మయ్య, కార్యదర్శిగా కొరబోయిన కుమారస్వామి, కోశాధికారిగా హన్మకొండ శ్రీధర్, ఉపాధ్యక్షులుగా సింగారపు బాబు, నలగంటి రత్నమాల, నమిండ్ల స్వామి, ఎండీ.బషీర్, బోళ్ల సాంబయ్య, ముంజాల సాయిలు, ఆరూరి కుమార్, 90మంది కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేంబేరి మలహాల్‌రావు, కత్తి కట్టయ్య, పెండ్యాల సారయ్య, ఎస్కే.అన్వనర్, కందికొండ రాజు, గడ్డమీద బాలకృష్ణ, పరికి మధుకర్, మొలుగోజు శారద, పుచ్చకాయల కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ముంజాల రమేష్, బొడ్డు రవి, కడియాల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల'లో ఎకో ఫ్రెండ్లీ దీపావళి వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ శివనగర్‌లోని ఏకశిలా డిజి పాఠశాలలో బుధవారం ఏకో ఫ్రెండ్లీ దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏక శిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ జరుపుకుంటారని తెలియ జేశారు. దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని అన్నారు. ఆధునిక రసాయనలతో రూపొందుతున్న బాణాసంచను ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ లవ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

శ్రీసాయి విజ్ఞాన భారతిలో...

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శబ్ద కాలుష్య రహిత దీపావళి జరుపుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని శశిధర్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు నందిగామ విద్యార్థి సన్నీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని నందిగామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గుండెబోయిన సన్నీ జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ విభాగంలో ఎంపిక కావడం జరిగింది. నందిగామ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరమని ప్రధానోపాధ్యాయు రాలు అనురాధ సన్నీని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు టి నాగరాజు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు పశాంత్ ఎంపిక

నవతెలంగాణ - చెన్నారావుపేట



రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి బదావత్ ప్రశాంత్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సునీత తెలిపారు. నవంబర్ 3,4,5 తేదీలలో మెదక్ జిల్లా తూప్రాన్ లో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు జరుగుతాయన్నారు ఉప్పరపల్లి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషి మరువలేనిదన్నారు. ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, రమాదేవి, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వరంగల్



జీడబ్ల్యూఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన గ్రేటర్ వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పించాల గోపాల్, కొత్తగట్టు సుధాకర్, ముఖ్య సలహాదారులుగా గోల్కొండ సాంబయ్య, మూడేళ్ల సతీష్, లీగల్ అడ్వైజర్‌గా సవ్ రత్నం, అధ్యక్షులుగా పూజారి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌గా మేకల రమేష్, దూకుడు సోమయ్య, సిలువేరు కోటేశ్వర్, ఉర్సు మల్లయ్య ఉర్సు ఎల్లయ్య జనరల్ సెక్రెటరీ గా మిట్టపల్లి రాజేందర్, జాయింట్ సెక్రటరీగా ఉగ్గె నిరంజన్, ఆలెపు వెంకటస్వామి, కూచన ప్రహల్లాద, విలాసాగర రాము, ట్రెజరర్‌గా చిదురాల మధుసూదన్, బాల సుధాకర్ రెడ్డిని ఎన్నుకొన్నారు.

ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ - పర్వతగిరి



ములుగు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన బాదం ప్రవీణ్ కుమార్‌ను బుధవారం పర్వతగిరి మం డలం లోని చింత నెక్కొండకు చెందిన మాజీ ఉప సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం కార్యవర్గ సభ్యులు ధర్నోజు దేవేందర్ చారి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జల్లి రైతు మిత్ర పరపతి సంఘం ఎన్నిక

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండలంలోని జల్లి గ్రామంలో రైతు మిత్ర పరపతి సంఘం కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగపండ్ల చిన్న రాజు, ఉపా ధ్యక్షులుగా మేరుగు రాజు, క్యాషియర్‌గా నాంపల్లి చిన్న నర్సయ్య, గౌరవ అధ్యక్షులుగా అంబాల రవి, కొంకాల భద్ర స్వామి, కొంకాల బాబు,కమిటీ సభ్యులుగా సంగెం రమేష్, జంపాల వీరన్న, తుమ్మేటి సుధాకర్, పిల్లల వీరన్న, నల్లగుంట్ల శీను, భీముడు సందీప్ రెడ్డి, వంగపండ్ల అనిల్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఏనుమాముల మార్కెట్‌కు 4రోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు నేటి నుండి వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు ఉంటున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం (నేడు) దీపావళి పండగ సందర్భంగా, శుక్రవారం అమావాస్య, శనివారం వారాంతపు యార్డ్ బందు, ఆదివారం వారాంతపు సెలవు మొత్తం వరుసగా నాలుగు రోజులపాటు మార్కెట్ యార్డు బందు ఉంటుందన్నారు. సెలవు దినాలలో రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించి ఇబ్బందులు పడవద్దు అని ఆమె కోరారు. తిరిగి సోమవారం (నవంబర్ 4న తేదీ నుండి) క్రయవిక్రయాలు పున ప్రారంభం జరుగుతాయని ఆమె తెలిపారు.

మార్కెట్ కు తేమలేని పత్తిని తీసుకురావాలి

ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర రావాలంటే రైతులు తేమ 8శాతం నుండి 12శాతం మధ్యలో ఉండే పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే క్రమంలో చెత్త చెదారం కొడిపత్తిని మరియు ఇతర వ్యర్థ పదార్థాలను తీసివేసి శుభ్రమైన పత్తిని మాత్రమే లూజు రూపంలో తీసుకువచ్చి మార్కెట్ పరిధిలో గల జిన్నింగ్ మిల్లుల వద్ద అమ్మి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.

అకాల వర్షంతో రైతన్న దిగాలు !

తడిసిన పత్తి పంట, నేలవాలిన వరి పంటలు



నవతెలంగాణ-ఖానాపురం

అన్నదాతలు రక్తం ధారపోసి వరి పంట సాగుకు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి, పంట చేతికొచ్చే సమయానికి వరుని రూపంలో రైతన్న గుండె బరువెక్కుతోంది. పంట ఏపుగా వచ్చిన ప్రకృతి కరుణించకపోవడంతో అప్పు తెచ్చి సాగు చేసిన పంట వర్షార్పణం కావడంతో రైతన్న దిగాలు చెదుతున్నాడు. మండలంలో పత్తి, మిర్చి పంటలతోపాటు వరి సాగు బుధవారం కురిసిన అకాల వర్షంతో దెబ్బతింది. వరి నేలవాలింది. ఇప్పటికే మండలంలో కొంతమేర కోతలు మొదలయ్యాయి. పంట చివరి దశలో కోతకు టూ వీల్స్, ఫోర్ వీల్స్ హార్వెస్టర్‌లతో వరిని కోస్తున్నారు. కానీ ప్రస్తుత వర్ష ప్రభావంతో నేల తడిగా ఉండడంతో చైన్ హార్వెస్టర్ ని ఉపయోగించడంతో అదనపు భారం పడే పరిస్థితి ఉంది.

కాశిబుగ్గ : బుధవారం కురిసిన అకాల వర్షానికి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పత్తి యార్డు లోని పత్తి బసాలు తడిసాయి. ఉదయం నుండే మబ్బులు వస్తున్నప్పటికీ రైతులను అప్రమత్తం చేయడంలో మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వర్షం మొదలయ్యాక పరదలు ఇచ్చినప్పటికీ చాలామంది రైతుల పత్తి బస్తాలు తడిసాయి.





గణపురం : మండల కేంద్రంలో బుధవారం ఒక్కసారిగా కమ్ముకొచ్చిన వాన రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా దంచి కొట్టింది. దీంతో మండల కేంద్రంలోని రోడ్ల పై నుండీ వర్షపు నీరు బారీ వరదలుగా ప్రవహించి రోడ్లన్నీ జలమయమయ్యాయి. వివిధ గ్రామాలకు వాహనాల్లో పనులకు వెళ్లిన కూలీలు ఇంటి ముఖం పట్టారు. మధ్యాహ్నం సూర్య ప్రతాపంతో పొద్దంతా తీవ్రమైన ఎండ వేడిమి, ఉక్కపోతతో వాతావరణం ఉండటంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సాయంత్రం మళ్లీ ఒక్కసారిగా వాతావరణం చల్లబడిపోయి వర్షం కురిసింది. దీంతో మిర్చి, వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు.

టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన చిట్యాల విజయ్ అనే కౌలు రైతు పత్తి పంట అకాల వర్షానికి తడిసి ముద్దయింది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతు కొట్టుమిట్టాడుతున్నాడు. చేతికి అందొచ్చిన పంట అకాల వర్షానికి దెబ్బతింటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సమయానికి వస్తుందన్న రైతు భరోసా కూడా చేతికిందడం కష్టంగా మారిందని, పెట్టుబడి అప్పు చేసి పంటలు పండిస్తే అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోతున్నామని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చెన్నారావుపేట : అకాల వర్షానికి వరి పంటలు నేల వాలాయి. బుధవారం మధ్యాహ్నం సమయంలో ఒక్క సారిగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో పత్తి నాయక్ తండా, దుబ్బ తండాలలో వరి పంటలు నేలవాలాయి. గుగులోతు ఈరు, జాటోత్ ఈర్య, బానోతు పత్తి నాయక్, బానోతు రాజు తదితర రైతులకు చెందిన వరి పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో చేతికి అందివచ్చిన వరి పంటలు అకాల వర్షానికి నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో నేలమట్టమైన వరి పంటలను సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.







పిడుగుపాటుకు వ్యక్తి మృతి

మహిళకు గాయాలు

నవతెలంగాణ - చెన్నారావుపేట

పిడుగు పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కాల్‌నాయక్‌తండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. తండావాసుల కథనం ప్రకారం... ఇదే తండాకు చెందిన కొర్ర నాగరాజు (30) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి మాదిరి గానే బుధవారం అదే తండాకు చెందిన బానోతు నర సింహ అనే రైతుకు పత్తి ఏరడానికి కూలి పనులకు వెళ్ళా డు. బుధవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఒక్కసారిగా పడింది. దీంతో ఉరుముల శబ్దం రావడంతో తనతో వెళ్ళిన 20మంది కూలీలు ఇళ్లకు రావడానికి పరుగులు పెట్టారు. వెనకాల అతను వస్తుండగా ప్రమాదవశాత్తు అతనిపై పిడుగు పడింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. తన తల్లి శాంతికి ఎడమ చేయికి గాయాలయ్యాయి.మృతుడికి భార్య విజయ, మూడు సంవత్సరాల బాబు, 20 రోజుల క్రితమే పుట్టిన మరో బాబు ఉన్నారు. పిడుగు పడి భర్త నాగరాజు మృతి చెందడంతో కట్టుకున్న భార్య, కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టిం చింది. కాల్‌నాయక్ తండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

'సర్వే'పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



నంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లకు శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సర్వే పారద ర్శకంగా ఉండాలని అన్నారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కగా సంబంధిత గణకుడు నిర్వహించాలని చెప్పారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయిలో గణకులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 2.63లక్షల కుటుంబాలున్నాయని, 150 కుటుంబాలకు ఒక గణకుడు చొప్పున 1841 గణకులచే సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచా రాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం వివరాలు నమోదు చేయాలన్నారు. నవంబర్ 3 నుండి 6వ తేదీ వరకు గృహాల లిస్టింగ్ చేసుకొని నవంబర్ 6వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేర బ్లాకు మించితే అదనపు బ్లాకులుగా కేటాయించి నమోదులు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకులో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. అనంతరం సర్వేకు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ స్వయంగా శిక్షణ పొందిన అధికారులకు అడిగి వారి సందే హాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, సీపీఓ గోవిందరా జులు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.



వరి పంటను జీనియస్ సీడ్స్ సందర్శన

నవతెలంగాణ - రాయపర్తి

జీనియస్ సీడ్స్ ఆధ్వర్యంలో వరి పంట క్షేత్ర ప్రదర్శన చేపట్టారు. బుధవారం మండలంలోని కొండూరు గ్రామంలో 101 అనే వరి రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఎండి శ్రీనివాస్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ జీనియస్ సీడ్స్ వారి జీనియస్ 101 రకం భోజనం చేసుకోవడానికి శ్రేయస్కరమైందన్నారు. అధిక దిగుబడితో పాటు అధిక నాణ్యత ఉంటుంది అని తెలిపారు. వరి పంట క్షేత్ర ప్రదర్శనకు విచ్చేసిన రైతులు పంటను చూసి రానున్న రోజుల్లో ఈ రకం వరి పంట సాగు చేయడానికి ఆసక్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట జయ ఎంటర్ప్రైజెస్ ఫర్టిలైజర్ యజమాని కార్తీక్, కంపెనీ మార్కెటింగ్ ఆఫీసర్ రాయిని శ్రీకాంత్, రైతు పోలినేని శ్రీధర్తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కు సన్మానం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం ఇంచర్ల లోని ఎమ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ప్రమాణ స్వీకారమహోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్ హాజరై బాదం ప్రవీణ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, మోహన్‌దాస్, విజయ్, ప్రసాద్, రమేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సంబురాలు



నవతెలంగాణ-నర్సంపేట

విద్యుత్ చార్జీల పెంపు నిలుదలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీలు పెంపుకై ప్రతిపాదనలు చేయగా ఈఆర్సీ చేపట్టిన పబ్లిక్ హియరింగ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించి ఈఆర్సీని ఒప్పించగలిగారన్నారు. గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచలేదని కేవలం పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీలను పెంచడానికి ఉపకరించిందన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించడం చారిత్రాత్మకమన్నారు. విద్యుత్ చార్జీల భారం మోపకుండా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నియంత్రించిందన్నారు. పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండీ.పాషా, దేవోజు తిరుమల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

గురిజాల క్రాస్ రోడ్డు వద్ద..

బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు నిలుదలపై సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభ రెడ్డి, కోమండ్ల గోపాల్ రెడ్డి, కొడారి రవి, మోటూరి రవి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, భూక్య వీరన్న, వల్లాల కర్ణాకర్, అల్లి రవి, ఎండీ.జాఫర్, భూక్య వీరన్న, పోటు రాయపురెడ్డి, భానోతు శంకర్, పెండ్యాల ప్రభాకర్, సుదాకర్‌లాల్, మాజీ ఎంపీటీసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతును బలంగా వినిపిస్తాం : మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతును బీఆర్ఎస్ తరపున బలంగా వినిపిస్తామని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ తన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఉచిత విద్యుత్ పథకం తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై రూ.18,500 కోట్ల భారాన్ని మోపాలని చూసిందన్నారు. విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాల్గొని విద్యుత్ చార్జీలు పెంచకుండా ఒప్పించారన్నారు. అమలుకానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ దీపావళి పండగపూట బాంబు పేల్చాలని చూసిందని , దీనిని బీఆర్ఎస్ అడ్డుకుందన్నారు. పేదలకు ఏచిన్న హాని జరిగిన వారి తరపున బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ బాబు మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచే పార్టీ బీఆర్ఎస్

రాయపర్తి : బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నర్సింహానాయక్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 18,500 కోట్ల భారాన్ని మోపాలనే కాంగ్రెస్ ప్రయత్నం హేయమైన చర్య అన్నారు. ఈ కుట్రను భగ్నం చేసి ప్రజల పక్షన విజయం సాధించడం సంతోషకరం అన్నారు. రాబోయే రోజులలో ప్రజలకి ఎటువంటి ఇబ్బంది జరిగిన బీఆర్ఎస్ చూస్తూ ఊరోకోదని స్పష్టం చేశారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పిందన్నారు. జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మండల పార్టీ బీసి సెల్ అధ్యక్షుడు కాశినాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
2
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

పౌరులందరికీ సమాన హక్కులు

● పరకాల ఆర్డీవో నారాయణ

నవతెలంగాణ-శాయంపేట



భారత రాజ్యాంగం ద్వారా పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని పరకాల ఆర్డీఓ నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని దళిత కాలనీలోని జీవన్‌నగర్‌లో బుధవారం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో నారాయణ మాట్లాడారు. పౌరహక్కుల పరిరక్షణ చట్టం 1955 అనుసరించి అంటరానితనం, ఎస్సీ,ఎస్టీలపై దాడులు, అట్రాసిటీ నిర్మూలన అవగాహన కల్పించారు. పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో కుల వివక్షతను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పరకాల ఏఎంసీ వైస్‌చైర్మన్ మారపల్లి రవీందర్, ఎస్సై ఎ హెచ్.ప్రమోద్‌కుమార్,ఆర్ఐలు రమేష్‌ఖన్నా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై ఎన్యుమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-శాయంపేట



సామాజిక, విద్యఆర్థిక, రాజకీయ, కులసర్వేకు సంబంధించి చేపట్టనున్న కులగణనపై ఎన్యుమరేటర్లకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఫణీచంద్ర అధ్యక్షతన శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరానికి ముఖ్యఅతిథిగా పరకాల ఆర్డీఓ నారాయణ హాజరై మాట్లాడారు. 2011 కుల గణన ప్రకారం మండలంలో 78మంది అంగన్వాడిటీచర్లు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్‌లుగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో బ్లాకులు పెరిగే అవకాశం ఉందని, పెద్ద గ్రామపంచాయతీలలో 150 ఇండ్లను బ్లాక్‌గా చేసి ఒకఎన్యూమారేటర్‌ను నియమిస్తామన్నారు. కులగణనకు ప్రభుత్వం ఫార్మాట్ అందజేసిందని, దానిపై ఎన్యుమరేటర్లకు అవగాహ న కల్పించామని, కోడ్‌నెంబర్ బుక్‌లెట్ ఆధారంగా చూపించినట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎంపీఓ రంజిత్ కుమార్, ఏవో గంగా జమున పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు మరువలేనివి

● కేయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగుల సేవలు మరువలేనివని కేయూ వైస్‌ఛాన్స్‌లర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆచార్య మహమ్మద్ ముస్తఫా, సూపరింటెండెంట్ పురం రమేష్ ఉద్యోగ విరమణ సమావేశంలో మాట్లాడుతూ వయస్సు కేవలం నెంబర్ మాత్రమే అన్నారు. ఉద్యోగ విరమణ తరువాత ప్రణాళికతో ఆరోగ్యకర జీవ నంతో సమాజ సేవలో ముందుకు పోవాలన్నారు. వారిని శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్స్‌చట్టంపై శిక్షణ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



సీనియర్ సిటీజన్స్ చట్టం-2007పై అధికారులకు శిక్షణ ఏర్పాటు చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లాకలెక్టర్ ప్రావీణ్యను సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు కణాంపురం దామోదర్‌లు వినతి పత్రం సమర్పించారు. దీంతో వయోవృద్ధులకు వివిధ కార్యాలయాల్లో ప్రయోజనం కలుగుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో సంస్కార వికాసశిక్షణ కార్యక్రమాలు, గ్రాండ్స్ పేరెంట్స్‌డేలను ఏర్పాటుకు అవకాశం కల్పించాలన్నారు.

శారదా విద్యాలయంలో ఘనంగా హరిత దీపావళి

నవతెలంగాణ-పరకాల



శారదా విద్యాలయం హై స్కూల్‌లో ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో బుధవారం హరిత దీపావళి ఘనంగా నిర్వహించారు. పచ్చని చెట్లు ప్రకృతిమధ్య హరిత లక్ష్మీదేవికి ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్ జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీకష్ణునితో కలిసి సత్యభామ నరకాసురుని వధించిందని చెడుమీద మంచి సాధించిన విజయానికి అందరూ దీపాలు వెలిగించి దీపావళి ఘనంగా జరుపుకుంటారన్నారు. దీపావళి రోజున టపాసులు పేల్చి వాతావరణం కాలుష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లభ్యంకాని యువకుడి ఆచూకీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సరదాగా ఈత కొడుదామని కెనాల్లో దూకిన యువకుడి ఆచూకీ ఐదు రోజులైనా లభ్యం కాకపోవడంతో కటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నా రు. హనుమకొండ పెద్దమ్మగడ్డకు చెందిన హన్మకొండ ఆదర్శ్ స్నేహితులతో కలిసి ఈ నెల 25న కెనాల్ వద్దకు వెళ్లారు. స్నేహితులు చూస్తుండగానే సరదాగా కెనాల్లో దూకాడు, వరద ఉధృతికి ఆదర్శ్ కొట్టుకు పోయాడు. ఆదర్శ్ దూకిన సమయం నుంచి కొట్టుకుపోతున్న వీడియోను స్నేహితులు ఫోన్లో రికార్డు చేశారు. స్నేహితులు చూస్తుండగానే కొట్టుకుపోతున్న విషయా న్ని స్వయంగా పోలీసులకు తెలియజేశారు.

టీవీఎస్ వాహనాన్ని ఢీ కొట్టిన టాటా ఏసీ

● ఐదుగురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని టాటా ఎస్ ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తా పడగా ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం మంగపేట మండలం కమలాపూర్ నుండి హనుమకొండవైపు వెళ్తున్న టాటా ఏస్ హసన్‌పర్తి మండలం అంబాల గ్రామానికి చెందిన కొమురయ్య టీవీఎస్ ఎక్సెల్‌పై ములుగు వైపు వెళ్తుండగా ఆత్మకూర్ దర్గా సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న టాటాఏస్ వాహనం టీవీఎస్ ఎక్సెల్ నీ ఢీకొట్టి అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో టీవీఎస్ ఎక్సెల్‌పై ప్రయాణిస్తున్న కొమురయ్యతోపాటు టాటాఏస్ వాహనం డ్రైవర్ లక్ష్మయ్య తో పాటు అందులో ప్రయాణిస్తున్న శ్రీకాంత్,శశాంక్, మౌనికలకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా క్షతగాత్రులను చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



వరిధాన్యం ఆరబోతలో రైతుల కష్టాలు

కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కోసం స్థలాలు ఆపుకుంటున్నరైతులు

నవతెలంగాణ-శాయంపేట



రైతులు ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించడం ఒక ఎత్తు అయితే, పండించిన ధాన్యాన్ని విక్రయించడం మరొక ఎత్తు అవుతుంది. మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల వరి ధాన్యం కోతలు ప్రారంభమయ్యాయి. ధాన్యం తేమగా ఉండడంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. మండలంలోని మైలారం గ్రామ శివారులో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలంకోసం ముందస్తుగా రైతులు టార్పాలిన్ కవర్లు, చీరలు పరిచి ఉండడం బుధవారం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. అక్కడే ధాన్యం ఆరబెడుతున్న మహిళా రైతును అడుగగా బుధవారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయని, ధాన్యం తేమగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టుకుంటున్నామని, స్థలంకోసం తోటి రైతులు ముందస్తుగా కవర్లు, చీరలుపరిచినట్లు తెలిపారు. ధాన్యం ఆరబెటుకోవడానికి స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ధాన్యం కొనుగోలుకు రైస్‌మిల్లర్లు సహకరించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు రైస్‌మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డిఏ, అధికారులు, రైస్ మిల్లర్లతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు.

సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జీవోనెం. 27 ప్రకారం 10శాతం బ్యాంకుగ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్‌ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఒక్కో రైస్‌మిల్లులకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. వారం రోజుల్లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను రైస్‌మిల్లర్లు సమర్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్‌మిల్లర్లు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. సన్న, దొడ్డురకం ధాన్యాల లోడులను వేరువేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి అన్నదాతలు మోసపోవద్దు





నవతెలంగాణ-ఎల్కతుర్తి

దళారులను నమ్మి రైతన్న మోసపోవద్దని విశాల సహకార సంఘం చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2360లు, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300లు చెల్లిస్తున్నామన్నారు. రైతన్న తేమ లేకుండా వరి ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించాలన్నారు. పట్టాపాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం తీసుకురావాలన్నారు. ధాన్యం అమ్మిన వారం రోజుల్లోగా నేరుగా రైతన్న ఖాతాలోనే జమ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, దేవేందర్‌రావు, చెవుల కొమురయ్య సొసైటీ పాలకవర్గం ముప్పు మహేందర్, మన్నుర్తి సమ్మయ్య, బ్యాంక్ సీఈఓ తిరుపతి, ఇంగే శివకుమార్ ఉన్నారు.

నడికూడ : వెంకటేశ్వరపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటేశ్వర్లపల్లెలో గ్రామంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కేటాయించిన కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలన్నారు. అలాంటప్పుడే ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు రూ.500లు బోనస్ వర్తిస్తుందన్నారు. దళారులకు విక్రయించి మోసపోకూడదని తెలిపారు.ఈ కార్యక్రమానికి పరకాల ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, డైరెక్టర్ బద్దిపడకు శ్రీలతతిరుపతిరెడ్డి, ఏఈఓ రామకృష్ణ, యారరఘు, పెద్దబోయిన రవీందర్, ఎరుకల అంజిరెడ్డి, పెండ్యాల విక్రంరెడ్డి, చెరుకుపల్లి రామచంద్రారెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, పాక పోచయ్య, ఆకుల రాజు, ఎరుకల అనంతరెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి సీపీ యూనిఫాం పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ ట్రాఫిక్ హోంగార్డ్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా చేతుల మీదుగా బుధవారం ట్రాఫిక్ యూనిఫారాన్ని అందజేశారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్‌విభాగంలో నిరంతరం ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన ట్రాఫిక్ యూనిఫారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, హోంగార్డ్స్ పనితీరు అభినందనీయమని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ హోంగార్డ్స్ భూమిక కీలకమని, ట్రాఫిక్, సమస్యలతో పాటు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ హెూంగార్డ్స్ మరింత శ్రమించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ పాల్గోన్నారు.

పదవి విరమణ మనసుకు కాదు

నవతెలంగాణ-ధర్మసాగర్



పదవి విరమణ వయస్సుకే గాని మనస్సుకుకాదని హెచ్ఎం మురళీ అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండలకేంద్రంలోని మండల పరిషత్ బాలుర పాఠశాల ఉపాధ్యాయురాలు భారతి పదవీవిరమణ అభినందన సభ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విశిష్ట అతిధి ధర్మ ప్రకాష్, శివసింగ్, రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, శిరీష, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

జర్నలిస్ట్ రాజుకి జర్నలిస్టుల నివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అనారోగ్యంతో చికిత్సపొందుతూ మృతిచెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ కాగితోజు రాజ్ కుమార్ మృత దేహానికి బుధవారం సాయంత్రం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు దాసరి కష్టారెడ్డి బీఆర్.లెనిన్, తుమ్మ శ్రీధర్‌రెడ్డి, వల్లాల వెంకటరమణ, చిలుముల సుధాకర్, గడ్డం రాజిరెడ్డి, బొక్క దయాసాగర్, తోట సుధాకర్ గాడి పల్లి మధు, నంబూద్రి, ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, వైస్ ప్రెసిడెంట్ బోడిగే శ్రీనివాస్, జనగాని ఆంజనేయులు, దొమ్మటి శ్రీకాంత్, విజయ్ రాజ్, మంచాల రాజు తదితరులు హాజరయ్యారు.

ఏకశిల హైస్కూల్లో పర్యావరణహిత దీపావళి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



భారతీయ ధర్మానికి, సంస్కృతికి ప్రతీకగా జరుపుకొనే దీపావళి పండుగ పర్యావరణహితంగా, కాలుష్యరహితంగా జరుపుకోవాలని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. హన్మకొండ కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్లో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి చక్కగా ముస్తాబై దీపపు ప్రమిదలతో ప్రదర్శనలు ఇచ్చారు. దీపాలు పూలతో అలంకరించిన రంగురంగుల రంగవల్లులు అందరిని ఆకర్షించాయి.కాలుష్య రహిత దీపావళిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించి జరుపుకోవాలని సూచిస్తూ, ప్రదర్శనలు ఇచ్చారు. పర్యావరణానికి హాని చేయని బాణాసం చాను మాత్రమే ఉపయోగించి సురక్షిత దీపావళి పండుగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణుగోపాల్, స్వప్న, స్వాతి, కల్పన, సుమలత , మమత, లక్ష్మి, స్వాతి ,వైశాలి, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీవో

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను హనుమకొండ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఆర్డీవో రాథోడ్‌రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్డీవోను కలిసిన బాలాజీ నాయక్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌డివో రమేష్ రాథోడ్‌కి పుష్ప గుచ్ఛమిచ్చి హనుమకొండ జిల్లాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లకావత్ బాలాజీనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తరతరాలుగా అణచివేయబడుతున్న బీసీ సమాజాన్ని మరింత అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని అఖిల భారత ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు ధర్నా చౌక్ వద్ద ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసీ సమాజాన్ని అణిచివేసే కుట్రలో భాగమే ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యుఎస్‌కు మద్దతు చేకూరే విధంగానే తెలంగాణ ప్రభుత్వం జిఓ నెం.29ను తీసుకొచ్చిందన్నారు. జిఓనెం. 29 రద్దు, ఇడబ్లుఎస్ రద్దు, కులజనగణన విధి విధానాలపై స్పష్టత కోరుతూ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పులి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ చింతం ప్రవీణ్, సోమరామమూర్తి, తిరునహరి శేషు, బుట్టి శ్యాంయాదవ్, ప్రొఫెసర్ గడ్డం భాస్క ర్, బొనగాని యాదగిరి గౌడ్, నయీం, వీరాస్వామి సంఘీభావం తెలిపారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

● 108 ప్రాజెక్టు మేనేజర్ పి.శివకుమార్

నవతెలంగాణ-సుబేదారి



దీపావళి పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ 108 ప్రాజెక్టుమేనేజర్ పి.శివకుమార్ కోరారు. బుధవారం ఆయన దీపావళి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ 108 గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ నుండి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళికి అత్యవసర పరిస్థితుల కేసులు 8శాతం నుండి 15శాతం వరకు పెరుగుతాయని అంచనా వేశారు. శ్వాసకి సంబంధించిన అత్యవసర పరిస్థితులు ప్రధానంగా పెరిగే అవకాశం వుందని, టపాసులు, పొగ వలన శ్వాసకి సంబందించిన కేసులు సగటుకంటే అధికంగా ఈ దీపావళికి 138 నుండి 150 అత్యవసర కేసులు నమోదు అయ్యే అవకాశం వుందని అన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటకు చెందిన మారేపల్లి వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించింది. పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారపల్లి కట్టయ్య, నాయకులు బాసాని మార్కండేయ పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మనిషిలో అలుముకున్న అజ్ఞానాంధకారాలు తొలగినప్పుడే జ్ఞానజ్యోతులు ప్రకాశిస్తాయని అటవీ, పర్యావరణ, దేవాదాయధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని మంత్రి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిష్ఠతో అడుగులు వేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా ప్రజలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య దీపావళి పర్వదిన శుభాకాంక్షలను బుధవారం తెలియజేశారు. దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జిల్లా ప్రజలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాల కలెక్టర్ ఆకాంక్షించారు.

ఆటో డ్రైవర్‌ల కుటుంబాలకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-సుబేదారి



శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆటో డ్రైవర్స్ ఎనగందుల సదానందం, మీరుబట్ల రమేష్‌లు ఇటీవల మరణించారు. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా వారిని ఆదుకోవాలని ఉదేశ్యంతో శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ తరపున కుటుంబ సభ్యులకు రూ.30 వేల నగదు, క్వింటాల్ బియ్యం చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షులు బోళ్ల సునీల్, క్యాషియర్ రాసమల్ల సురేష్, ఆవునూరి లక్ష్మణ్, జోగు కొమురయ్య, గోపి సుధాకర్, సత్తు రాజు, రాపర్తి యాదగిరి, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వే నిబద్ధతతో చేయాలి

● మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు

నవతెలంగాణ-కమలాపూర్



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిబద్ధతతో చేయాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. బుధవారం మండలంలోని రైతు వేదికలో ఇంటింటి సర్వే గురించి అంగన్వాడీ, వివోలకు వివిధ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టాలనే మంత్రిమండలి నిర్ణయం ప్రకారం సర్వేనిబద్ధతతో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవి, ఏపీఎం నారాయణ, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్, సీసీలు, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● కమలాపూర్ తహసిల్దార్ సురేష్

నవతెలంగాణ-కమలాపూర్



ప్రజలకు హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని నేరెళ్లలో పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా ప్రజలకు హక్కుల పై చట్టాలపై కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై దళితులు,మహిళల రక్షణ కోసం ఏర్పడిన చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. దళితులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ నర సయ్య, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, ఎఫ్ఏ ఆకుల శ్రీనివాస్, గో ల్కొండ సదానందం, మోరే ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ ముప్పు నరసయ్య, కోడేపాక రాజయ్య, చెలుపాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, రామునాయక్, మోయిజ్,లక్ష్మి ప్రసాద్, రాజీవ్,ప్రణయ్, హ్యాపీ గ్రేస్, రవళిక తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జన విజ్ఞాన వేదిక కాజీపేట మండల శాఖ తరఫున చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను కాజీ ఎట ఎంఈవో బి.మనోజ్‌కుమార్, జేవీవీ మండల శాఖ అధ్యక్షులు పాల కుమారస్వామి (రవి) బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్‌ప్రగతి కోసంసైన్స్ స్వావలంబన కోసం సైన్స్ అంశాలను దృష్టిలోపెట్టుకొని జనవి జ్ఞానవేదిక చేస్తున్న పనితీరును ప్రశంసించారు. సైన్స్ సంబరాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాల కుమారస్వామి (రవి) మాట్లాడుతూ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నవంబర్ 7న, మండలస్థాయి 21న, జిల్లా స్థాయి 28న, రాష్ట్రస్థాయి డిసెంబర్ 14, 15 ,16 తేదీలలో తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహించబడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీవీ.రాజగోపాల్, మాధవి లత, నవీన్‌కుమార్,విజయ,సునీత,రాజశ్రీ, వాణిశ్రీ, రేణుకా, దేవి,రిజ్వాన పాల్గొన్నారు.

నిఘా నేత్రాలు అమర్చుకోవాలి : సీఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేరాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిఘా నేత్రాలు అమర్చుకోవాలని భూపాలపల్లి సీఐ డి నరేష్ కుమార్ సూచించారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో ఆరు సీసీ కెమెరాలను హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సహకారంతో కాలనీ వాసులు సీసీ కెమెరాలప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సిఐ నరేష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా నేరాల నియంత్రణ చేయవచ్చని అన్నారు. ఈ మధ్య కాలంలో చాలామంది వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వస్తూ తమ వంతు సహాయం అందిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్న తక్షణమే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ స్వీకరించొద్దని, ఓటీపీలను ఎవరికి తెలియపరచవద్దని సూచించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సత్కరించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పోలీసు సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

త్వరలో నిర్వహించే సామాజిక,ఆర్థిక సర్వే 2024లో భాగంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ శ్యామ్ సుందర్, తహశీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొయ్యూర్ రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్నీ శిక్షణ ట్రైనర్ ఏఎస్ఓ శివకృష్ణ శిక్షణ నిర్వహించారు. శిక్షణ మాస్టర్ మాట్లాడారు. ప్రజల కు ఇబ్బందులు కలుగకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ,ప్రతి కుటుం బం, సామాజిక, ఆర్థిక, రాజకీయ కులాల వారిగా వివరాలు నమోదు చేయడంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'బుడా'తో భూపాలపల్లి 'బడా..'

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి గ్రీన్ సిగ్నల్ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



ఫలించిన ఎమ్మెల్యే జీఎస్సార్ కృషి
హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

నవతెలంగాణ-భూపాలపల్లి

బుడాతో భూపాలపల్లి బడాగా మారనుంది. జిల్లాకు పరిపాలన, అభివృద్ధి అంశాల్లో మరో కీలక ముందడుగు పడింది. పట్టణీకరణను క్రమపద్ధతిలో ముందుకు తీసుకెళ్లేందుకు, సమగ్రమైన అభివృద్ధి చేపట్టేందుకు వీలుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను పట్టణ అభివృద్ధి ప్రాధికారిక సంస్థను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో కొత్తగా 28 యూడీఏలను ఏర్పాటు చేయగా అందులో భూపాలపల్లికి చోటుదక్కింది. పట్టణాభివృద్ధి సంస్థలను ముందుకు నడిపించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా ఆయన నియమించే అధికారి సభ్యుడిగా ఉంటారు. మొత్తం ముగ్గురు రాష్ట్ర స్థాయి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కొనసాగనున్నారు. పట్టణ అభివృద్ధి స స్థల ఏర్పాటుతో జిల్లా కేంద్రంతోపాటు మున్సిపాలిటీ వాటి పరిసర గ్రామాలు సమగ్రమైన అభివృద్ధికి అడు గులు వేయనున్నాయి. నాడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి మండల కేంద్రం, మున్సిపాలిటీగా, ఆ తర్వాత జిల్లా కేంద్రంగా అవతరించి యూడీఎఫ్‌గా ఏర్పడనుండ టంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో ఏకైక భూపాలపల్లి పురపాలకసంఘంతో పాటు 221 రెవెన్యూ గ్రామా లను కలుపుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు భూపాలపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (బుడా) ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం గెజిట్ విడుదల చేసింది. జీవో నంబరు 179 ప్రకారం ఉత్తర్వులను రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ భూపాలపల్లి పురపాలక సంఘం కార్యాలయానికి పంపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 13 జిల్లాల్లో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్త ర్వులు జారీ చేసింది. రెండో విడతలో భూపాలపల్లి జిల్లాను అర్బన్ డెవలప్మెంట్ అథారి టీగా రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు సోమవారం ఆమోదించింది. బుడా ఏర్పాటుకు కొద్ది నెలలుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు చేస్తున్న కృషి కూడా ఫలించింది.






భూపాలపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా భూపాలపల్లిని ఇతరులు అసూయ పడేలా ఆదర్శంగా తీర్చి దిద్దుతాం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ.144.83 కోట్ల నిధులు మంజూరు చేసింది. రాష్ట్రంలోనే పూర్తిగా వెనుకబడిన భూపాలపల్లి జిల్లాలోని మారుమూల అటవీ గ్రామాలు, గోదావరి పరివాహక ప్రాంత ప్రజ లకు రహదారుల సౌకర్యం మెరుగుపడనుంది. ఇందులో గ్రామీణ ప్రాంత రహదా రుల నిర్మాణం(సీఆర్ఆర్ గ్రాంటు ద్వారా 14 పనులకు రూ.63.35 కోట్లు, రోడ్ల మరమ్మతు, లోలెవల్ కల్వర్టుల నిర్మాణాలకు మొత్తం 43 పనులకు రూ.81.48 కోట్లు కేటాయించాము. ఇక గుంతల రహదారులకు మోక్షం కలగనుంది. మారుమూల అటవీ గ్రామాల రహదారులు మెరుగుపడనున్నాయి. ఇటీవల భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, మొగుళ్లపల్లి తదితర మండ లాల్లో పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాం. నేడు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి ఉంటుంది. తద్వారా జిల్లాకు అధిక నిధులు మంజూరు అవుతాయి. దీంతో కనివిని ఎరుగని రీతిలో భూపాలపల్లి అభివ ద్ధి జరుగుతుంది.

10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను కలుపుతూ..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు చెందిన రెవెన్యూ గ్రామా లతో పాటు ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధి లోని మూడు గ్రామాలు మినహాయించి, మొత్తం రెవెన్యూ గ్రామాలను బుడా పరిధిలో కలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 2,293 చదరపు కిలోమీటర్ల విస్తీర?ం వరకు ఉన్న పంచాయతీలను సంస్థ పరిధిలోకి తీసుకొ చ్చారు. గత ఆరేళ్ల క్రితం కేవలం భూపాల పల్లి మున్సిపాలిటీ పరిధిలో చుట్టూ 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను కలు పుతూ, భూపాలపల్లి అర్బన్ డెవలప్మెంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా, కాగితాలకే పరిమితమయ్యాయి. గోదావరి పరివాహక ప్రాంతం, విశాలమైన అడవులు, ముఖ్యంగా విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం, సింగరేణి బొగ్గు గనులతో విస్తరించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుతో జిల్లా అభివ ద్ధితో భూపాలపల్లి పట్టణం కొత్త రూపురేఖలను సంతరించుకోనుంది. పాలన పరమైన కొత్త వ్యవస్థలు, విధనాలు అందు బాటులోకి రానున్నాయి.

శర వేగంగా అభివృద్ధి...

భూపాలపల్లి పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు అయితే పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళిక ప్రకారం రహదారులు, కాలువలు, శర వేగంగా అభివృద్ధి జరుగుతుంది. మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా గ్రామాల్లో లే అవుట్లలో ఏర్పాటు చేసిన నివాస స్థలాల్లో భవన నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులు సులభంగా లభించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఇరుకుగా ఉన్న అంతర్గత రోడ్ల విస్తరణతో పాటు మొక్కల పెంపకం, జంక్షన్ల అభివృద్ధితో పాటు డివైడర్ల మధ్యలో మొక్కలుపెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ఖాళీ స్థలాలు, పరిశ్రమల ఏర్పాటుకు, రోడ్ల విస్తరణతో చెరువుల పరిరక్ష ణతో పాటు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా స్థిరాస్తి వ్యాపారులునిబంధనల ప్రకారమే వెంచర్లు, భవన నిర్మాణాలు చేసేలా నిఘా పెరుగుతుంది.

'సర్వే' పర్యవేక్షణకు అధికారుల నియామకం

నవతెలంగాణ-భూపాలపల్లి

సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిని, కోర్ కమిటీ అధికారులను, మండల ప్రత్యేక అధికారులను నియమిస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా కోర్ కమిటీ అధికారులుగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, ఆర్డిఓ మంగిలాల్, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులుగా జిల్లా అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లికి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు, మహముత్తారంకు ఎస్సి కార్పొరేషన్ ఈడీ ఎం వెంకటేశ్వర్లు, కాటారానికి జిల్లా ఉద్యాన వనశాఖాధి కారి డి సంజీవరావు, భూపాలపల్లి మున్సిపాలిటీకి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ సిద్దార్ధ రెడ్డి,రేగొండ కు జిల్లా భూగర్భ జల వనరుల అధికారి కె శ్రీనివాస్,చిట్యాలకు జిల్లా సంక్షేమ అధికారి కె చిన్నయ్య, గణపురంకు జిల్లా పశు సంవర్ధక అధికారి కె కుమారస్వామి, మల్హర్ కు జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏ అవినాష్, మొగళ్లపల్లి కి జిల్లా ఎస్సి అభివ ద్ధి అధికారి డి సునీత, పలిమెలకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయ భాస్కర్, టేకుమట్లకు జిల్లా బిసి సంక్షేమ అధికారి శైలజ,మహాదేవపూర్ కు డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, కొత్తపల్లిగోరికి సహాయ గ్రామీణాభివృద్ధి అధికారి మంజులా దేవిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

పకడ్బందీగా నిర్వహించాలి : భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్

నవతెలంగాణ-రేగొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రేగొండ, గోరు కొత్తపల్లి మండలాలకు చెందిన ఎన్యుమరేటర్లకు సమగ్ర కుటుంబ సర్వే పై శిక్షణ తరగతులు నిర్వహించారు. భూపాలపల్లి ఆర్డీవో హాజరై మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించాలని అన్నారు. సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను ఏ విధంగా చేపట్టాలని విషయంపై తగు సూచనలు, సలహాలు అందజేశారు. వివరాల నమోదు అత్యంత పారదర్శకంగా ఉండాలని తెలిపారు. రేగొండ మండల సర్వే స్పెషల్ ఆఫీసర్ కే. శ్రీనివాస్, కొత్తపల్లి గోరి మండల సర్వే స్పెషల్ ఆఫీసర్ మంజులాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తాహసిల్దార్‌లు శ్వేత, వీరభద్రం, ఎంపీఓ రాంప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సీసీలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ వీఓఏలు పాల్గొన్నారు.

కేటీపీపీలో నిఘా అవగాహన వారోత్సవాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ ఆద్వర్యంలో (విజిలెన్స్ అవేర్నెస్ వీక్) నిఘా అవగాహన వారోత్సవాలు వేడుకలు సర్వీస్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించారు. చీఫ్ ఇంజినీర్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ దేశాల శ్రేయస్సు కోసం సమగ్రత సాంస్కృతిక నిఘా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు డివిజనల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇంజనీరింగ్ అసోసియేషన్ నాయకులు వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాల నాయకులు, మహిళా ఉద్యోగులు, ఆర్టీజన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

'హక్కుల పట్ల అవగాహన అవసరం'

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. బుధవారం మండలంలోని పర్లపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పౌర హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఏఎస్సై ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



పేదల పక్షాన బీఆర్ఎస్ పోరాటం : మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పేదల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని సమర్థవంతంగా ఆపడంలో విజయం సాధించినందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రతి రోజు ప్రజలను ఇబ్బందులు పెట్టే పనులు, ప్రతిపక్ష నేతల పై కక్ష్య సాధింపు కుట్రలకు తెరలేపింది తప్ప ప్రజల సంక్షేమం కోసం చేసిందేమీ లేదన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి నేటి వరకు చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు. భూపాలపల్లిలో గతంలో తాను పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం జరిగిందని, వాటిని నేటికి కేటాయించకుండా మరుగున పెడుతూ వేరే వ్యక్తులకు ఇవ్వాలని చూస్తున్నరాని ఆరోపించారు. దీపావళి లోపు అర్హులై ఎంపికైన లబ్దిదారులకు ఇవ్వకుంటే తాళాలు పగలగొట్టి గృహప్రవేశం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, జాగృతి నాయకులు, గండ్ర యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

నవంబర్ 24, 25 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 3వ మహా సభలను విజయవంతం చేయాలని అదేవిధంగా విరాళాలు ఇచ్చి భవిష్యత్తు పోరాటాలకు సహకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాసభలకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు గొల్లపల్లి నాగయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జె. వెంకటేష్ హాజరవుతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తులో ప్రజల సమరశీల పోరాటాలకు రూపకల్పన చేస్తారని తెలిపారు. కేంద్ర బీజేపీ సర్కారు మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రధాని అవాసి యోజన పథకం కింద 10 లక్షల రూపాయలు ఇచ్చి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామన్న మాటలు నీటి మూటలే అయ్యాయని విమర్శించారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వారికి అప్పగించే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న 49 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడ నిరుద్యోగుల పాలిట ఉరితాడుగా తయారయ్యాడని విమర్శించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తామని అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని, జిల్లా కేంద్రంలో కనీసం ఇంజనీరింగ్ కాలేజీ, బీఈడీ కాలేజీ, లా కాలేజీ లేకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. జిల్లాలో సింగరేణి జెన్కో పరిశ్రమలో ఉన్నప్పటికీ, వాటి ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం, ఎరువుల కర్మాగారం, సిమెంటు కర్మాగారం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలం చెందారని ఆరోపించారు. అటవీ అక్కల చట్టాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్లనే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, కారల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ, బాంబుల గడ్డ సిఆర్ నగర్, రాజీవ్ నగర్, శాంతినగర్ వాసులకు ఇంటి పట్టాలు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా పాలకులు నిర్లక్ష్యం వీడి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలేసిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇంటి పట్టాలు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పలిమెల, మహాముత్తారం, మలహర్ రావు, మహాదేవపూర్ మండల కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు కనీసం ఇంటి పట్టాలు కూడా ఇచ్చిన స్థితి లేదన్నారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే దశల వారి పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరు రమేష్, పోలం పెద్ద రాజేందర్, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, చింతల రజనీకాంత్, సూదుల శంకర్, ఎస్. ప్రీతి, ఆతుకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్యదర్శుల దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో ప్రజలకు సమర్ధవంతమైన విధానపర నిర్ణయాలతో నిర్మాణాత్మకమైన పథకాల రూపకల్పనకు పూనుకోవడం హర్షణీయమని, ఈ నేపథ్యంలో తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ శ్యాం సుందర్‌కు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జూని యర్ కార్యదర్శులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము క్షేత్రస్థాయి విధి నిర్వాహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటు ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యలతో పాటు తీవ్రమైన పనిభారంతో ఆర్థి కంగా, మానసికంగా కృంగిపోతున్నామన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు సంబంధం లేని పలు రకాల పనులు, సర్వేలు చేపిస్తుంది. మా ద్వారా నా ణ్యమైన వివరాలు, సమాచారం అందుతున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపట్లేదని అన్నారు. ఈ తరుణంలో స్పష్టమైన కార్యచరణ ప్రకటన విడుదలచేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగుళూర్ గ్రా మపంచాయతీ వద్ద బుధవారం తాసిల్దార్ రాథోడ్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిం చారు. గ్రామ స్పెషల్ అధికారి ప్రసాద్ పోలీస్ ఫారెస్ట్, ఇతర శాఖల అధికారులు పాల్గొని రా జ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దామోదర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజషనింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్, మం డల ప్రధాన కార్యదర్శి మోటామ్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రాములు పాల్గొన్నారు.



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా తిరుపతిగౌడ్



నవతెలంగాణ-భూపాలపల్లి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా పెరుమాండ్ల తిరుపతిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సాయం త్రం జిల్లా కేంద్రంలోని కుందూరుపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రెటరీగా యంసాని సంతోష్ , కాసిటి రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కోరే రమేష్ , మొదటి వైస్ ప్రెసిడెంట్ గా రవీందర్ రెడ్డి, రెండవ వైస్ ప్రెసిడెంట్ గా పిట్ట బిక్షపతి, జనరల్ సెక్రెటరీగా గడ్డం వెంకటస్వామి, జాయింట్ సెక్రెటరీగా తుమ్మల రవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నల్లబెల్లి అభినవరావు , అడ్వైజర్ నెంబర్ ఫోరండ్ల సంతోష్, ఈసీ మెంబర్లుగా అల్లూరి రవీందర్ రెడ్డి, అంకిల్లా రఘుపతి రెడ్డిగా ఏకగ్రీవంగా నియమించారు. జిల్లా అధ్యక్షులు తిరుపతిగౌడ్ మాట్లాడుతూ రానున్న రోజులలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంజీఎం హైస్కూల్‌లో దీపావళి సంబురాలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఎంజీఎం పాఠశాల కరస్పాండెంట్ గ్యాధంగి సతీష్ మాట్లా డుతూ... భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటన్నారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. అనంతరం, స్వీట్ల పంపిణీతో పాటు, టపాసులు పేల్చారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రతి వ్యక్తి సత్ప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలి

సన్ ర్యాలీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి వ్యక్తిలో సత్రప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలని, అజ్ఞానాన్ని అంధకా రాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రకాశింప చేయడానికి గుర్తుగా దీపావళి పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని సన్ వ్యాలీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్ అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలం పుల్లూరి రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు జరుపుకున్నారు. డైరెక్టర్ మీనం సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను ఏవో తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు,సేల్స్ రిజిస్టర్,బిల్ బుక్స్ మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్స్ అప్డేట్ చేసుకోవాలని అన్నారు. రైతులకు బిల్స్ తప్పకుండా ఇవ్వాలని, ఎరువులను ఎక్కువ ధరలకు అమ్మకూడదని అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఎటువంటి ఎరువులను కూడా సరఫరా చేయొద్దని సూచించారు. నిబం ధనలు బేకాతర్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, శరత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో మున్సిపల్ పరిధిలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదు పై ఏర్పాటు చేసిన మండల స్థాయి ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్యూమరేటర్ లు పూర్తి స్థాయిలో అవగాహన పొందాలన్నారు. జిల్లా కోడ్ 19, మున్సిపల్ కోడ్ 01లను తప్పక నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ లో ఉన్న 30 వార్డులలో ఏ ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టరాదన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో తెలియనివ్వరాదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, జిల్లా పరిశ్రమల అధికారి సతీష్, చేనేత జౌళి శాఖ అధికారి చౌడేశ్వరి, మండల మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అపార నష్టం

నవతెలంగాణ-పాలకుర్తి



అకాల వర్షంతో రైతన్నకు అపార నష్టం కలిగింది. బుధవారం అకాలవర్షం దంచికొట్టడంతో పాలకుర్తితో పాటు మండలంలోని గ్రామాల్లో రైతులు ఆవేదన చెందారు. రుతుపవనాల కష్టపడి లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండిన పంటను దిస్తే అకాలవర్షం అపార నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు ఆరబెట్టుకొని, తాలు లేని ధాన్యాన్ని తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. అకాలవర్షం కొరియడంతో ఆరబెట్టిన ధాన్యం నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు విలవిలలాడారు. నీటి వరదలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని రైతులు ఎన్నారు పైతం లెక్కచేయకుండా ఒక చోటికి కుప్ప పోశారు. పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షం కురిసిపోతలవడంతో వరి కోత యంత్రాలకు డిమాండ్ పెరిగిందని రైతులు వాపోయారు. ఏ పంటకు ఉపయోగపడని చెడగొట్టువాన అని రైతులు తెలిపారు. అకాల వర్షాలతో పత్తి పంట నీటి పాలు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి తీయడానికి కూలీల కొరత ఎక్కువగా ఉందని, ఒక్కొక్కరికి రోజువారీ 400 నుండి 500 వెల్లించిన రావడం లేదని తెలిపారు. అకాల వర్షంతో అపార నష్టం తప్ప లాభం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతీ ఇంటా సిరుల పంట కురిపించాలి

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీపకాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈదీపావళి ప్రతీఇంటా సిరుల పంట కురిపించాలని, కారుచీకట్లను దీపాలకాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తొలగించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని అన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల నిక్కక్షపాతంగా ప్రవర్తించాలి

● వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన పిమ్మట, రశీదు అందించాల ని, ఎఫ్ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని, సన్నిహిత విధుల్లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పరిశీలించారు. పోలీసు కిట్ ఆర్టికల్స్, సామాగ్రిని తనిఖీ చేసి, పోలీసు కవాతును నైపుణ్యత, ఉద్యోగ బాధ్యత విధులు, స్టేషన్ హౌజ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా నమ్మకం కలిగే విధంగా పోలీసులు విధులు నిర్వర్తించాలని అన్నారు. పోలీస్ ఉద్యోగం బాధ్యతాయుతమైనదని, క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏసీపీ భీం శర్మ, సీఐ జి.వేణు, ఎస్సైలు వినయ్ కుమార్, రమేష్, కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల నరసింహులు జయంతిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు జయంతిని విజయవంతం చేయాలని నల్ల నరసింహుల విగ్రహ కమిటీ సభ్యులు చింత కింది అరుణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల బస్టాండ్ సమీపం లో నల్ల నరసింహులు చౌక్ వద్ద నవంబర్ 5న నల్ల నరసింహులు జయంతిని పురస్కరించుకొని విగ్రహవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ విగ్రహవిష్కరణ సభ్యులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవసాని శంకర్, కూరపాటి సుదర్శన్,పోగు శ్రీనివాస్, పోగుచంద్రశేఖర్,శ్రీరామ్ సుధాకర్, పెనుగొండ రమేష్,సిలువేరు వెంకట బిక్షపతి, బైరు భార్గవ్, కాటబత్తిని రమేష్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీకి పార్థివ దేహం అప్పగింత

నవతెలంగాణ-జనగామ



వైద్య విద్య పరిశోధన కోసం జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి మంత్రి లక్ష్మీ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అప్పగించారు. ఆలేరు మండల సాయిగూడెం గ్రామ నివాసి మంత్రి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా సమాజహితం కోరి కుటుంబ సభ్యులు కుమారుడు మంత్రి దేవేందర్, కూతుర్లు ముగ్గురు, మనుమలు, మనవరాలు వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజికి అప్పగించడానికి ముందుకు వచ్చారు. దీంతో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అంబులెన్స్‌లో పార్థివదేహాన్ని జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ రావు, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మానస, డాక్టర్ జితేందర్, అనాటమీ సిబ్బందికి అప్పగించారు.

ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కురుపడ్ పాషా, ప్రేమసేవాసదనం వ్యవస్థాపకులు, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ భిక్షపతి, అసోసియేషన్ అధ్యక్షులు కోరెడ్డి మల్లారెడ్డి, సలహాదారులు అడెప్పు రాజేంద్రప్రసాద్, దశపతి, తాటిపల్లి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో సూక్ష్మ సేద్య పథకంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరింగ్ పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు అర్హులైన, అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి వి.శ్రీధర్ బుధవారం తెలిపారు. బీటెక్ వ్యవసాయ ఇంజనీరింగ్ తోపాటు, తప్పక "సేద్యం" పై అవగాహన, 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. నెలకు రూ.లు 32,393/- వేతనం ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 5వ తేదీలోగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ - రూమ్ నెంబర్. ఎఫ్ - 19లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు దరఖాస్తులు అందించవచ్చునన్నారు. ఇతర వివరాలకు 8977714094 %ు% 7396056663 లను సంప్రదించాలన్నారు.

ధ్యానం కొనుగోలు వెంటనే చేపట్టాలి : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-లింగాలఘణపురం



కొనుగోలు కేంద్రాలు తెచ్చి ధ్యానం వెంటనే కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఐకేపీ కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం మండలం లోని పటేల్ గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న పుస్తకాలను తనిఖీ చేయడం జరిగింది. ధాన్యం కుప్పలను పరిశీలించిన తర్వాత వెంటనే కొనుగోలు ప్రారంభించాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.. ఈ సందర్భంగా వారితోపాటు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హతిరాం డి.సి.ఎస్.ఓ సరస్వతి, సివిల్ సప్లై డిటి శ్రీనివాస్, దేవా, ఏపీఎం శంకరయ్య, సి.సి. శ్రీకాంత్ రెడ్డి, కొనుగోలు కమిటీ సభ్యులు అనిత, రమ ఉన్నారు. మండలం లోని పటేల్ గూడెం నవాబుపేట, వడిచెర్ల కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో వసంత సందర్శించారు.

బాలికల భద్రతకు భరోసా అందించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బాలిక, శిశు సాధికార క్లబ్బులు ఏర్పాటుచేసి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బాలికా, శిశు సాధికార క్లబ్ ఏర్పాటు మీద బుధవారం కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధపరచడమే లక్ష్యంగా అన్ని పాఠశాలల్లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యాశాఖ, పోలీస్‌శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యాలపై ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వైద్య సహకారంతో అవగాహన కల్పించాలన్నారు. 100,1098,181 వంటి టోల్ ఫ్రీ నంబర్లను పాఠశాలలో ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, జెడ్పీసీఈఓ గోపియారేశం, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ పాల్గొన్నారు.

మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సిందే :కలెక్టర్

రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు పై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జీవో 27 ప్రకారం 10శాతం బ్యాంకు గ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జిల్లాసివిల్ సప్లయి మేనేజర్ హతీరామ్‌నాయక్, జిల్లామార్కెటింగ్ అధికారి, రైస్ మిల్లుల యాజమాన్యం ముత్తయ్య జయహరి, బెల్లె వెంకన్న, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : డీపీవో

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతీ ఇంటిని భాగస్వామ్యం చేసేలా అన్ని రకాల వివరాల నమోదుతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి స్వరూపారాణి అన్నారు. ఆమె బుధవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రెవెన్యూ డివిజన్ అధికారి డీఎస్ వెంకన్న ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి గుర్తింపు ఇచ్చి అవసరమైన ఒకరోజు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ఈ సర్వేలో సేకరిస్తామని అన్నారు. కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా అవగాహన కలిగే విధంగా నవంబర్ 1నుంచి సేకరణ ఇండ్లలోకి సమాచారం ఇవ్వాలని అన్నారు.

నవంబరు 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే ఎలా చేయాలి. వివరాలు ఎలా సేకరించాలి. ప్రజలనుంచి వచ్చే ప్రశ్నలకు ఏవిధంగా సమాధానం ఇవ్వాలనేది శిక్షణలో సూచనలు, సలహాలు అందించారు. ప్రతీ ఒక్కరు 150 కుటుంబాల వివరాలను సేకరించాలని అన్నారు.నవంబర్ 18నాటికి వివరాల నమోదు సంపూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఆయా గ్రామాల అధికారులు, అనుబంధ సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ జనగామ అధ్యక్షులుగా డాక్టర్ బాలాజీ



నవతెలంగాణ-జనగామ



ఐఎంఏ జనగామ జిల్లాఅధ్యక్షులుగా డాక్టర్ బాలాజీ ఎన్నికయ్యారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఐఎంఏ డాక్టర్ల సమావేశంలో ఐఎంఏ జనగామ ప్యానెల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ బాలాజీ, జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ శేఖర్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ స్వప్న లింగమూర్తి, కోశాధికారిగా డాక్టర్ వనం శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఐఎంఏ అభివృద్ధి కోసం, డాక్టర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.

సీపీఐ(ఎం)ను రాజకీయంగా ఎదుర్కోలేక ఎస్సీ,ఎస్టీ కుట్రకేసులు

● కోర్టుకు హాజరైన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జనగామ



రాజకీయంగా సీపీఐ(ఎం) ఎదుర్కోలేకనే ఆ పార్టీ నాయకులపై అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎస్సీ,ఎస్టీకుట్ర కేసునమోదు చేయించారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) నాయకులు ఎస్సీ,ఎస్టీ కేసులో హనుమకొండ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలను, లేవనెత్తున సమస్యలకు పరిష్కారం చూపలేక నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అధికార బీఆర్ఎస్ ను అడ్డపెట్టుకొని సీపీఐ(ఎం) ఉద్యమాన్ని నీరుగార్చాలని నాటి పోలీసు అధికారులను ఒత్తిడిచేసి ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని అడ్డుపెట్టుకొని కుట్ర కేసులు పెట్టించారన్నారు. నాడు అమరజీవి ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభ జనగామ పట్టణంలోని దబల్ బెడ్‌రూమ్ కాలనీలో జరుగుతుండగా కావాలని కొంత మందితో గొడవలు సృష్టించి ఆగొడవలను ఆసరాగా చేసుకుని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లతోపాటు మరో 14 మందిపై ముత్తిరెడ్డి కేసు పెట్టించారని మండిపడ్డారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో పరువు ప్రతిష్టలు దిగజార్చిన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జాడా పత్తాలేకుండా కనుమరుగయ్యారన్నారు. జనగామలోనే నా కట్టెకాస్తుంది కాలుదని, నా చితభస్మం జనగామ నియోజక వర్గంలో చెరువు కుంటల్లో కలపాలని ప్రతిజ్ఞ చేసిన ముత్తిరెడ్డి ఎంతోమంది ప్రజల ఉసురు, గోస తగిలి అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్నోళ్లు ఎవరు చరిత్రలో నిలబడలేదని, కాంగ్రెస్‌లో కలిసిపోయిన ముత్తిరెడ్డికి హితవు పలికారు.

కుట్ర కేసులో హాజరైన వారిలో పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, బూడిద ఆంజమ్మ, మారబోయిన మల్లయ్య, భీర రజిత, బిట్ల లక్ష్మి, వడ్డేపల్లి బ్యైస్టింగ్‌టన్, పల్లెం శంకర్, బూడిది ప్రశాంత్, గుంటి పెల్లి బాలు, మేడ నరసింహులు, గుండె విజేందర్, మంద నరసింహులు, కొత్తపల్లి మధు లో ఉన్నారు.

గంజాయి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి



గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామని పాలకుర్తి సీఐ గద్దె మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్సై దూలం పవన్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ ఈనెల 29న పాలకుర్తిలో గల కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల పాఠశాల వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై 22 కిలోల గంజాయిని తరలిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పైడా సురేష్ పట్టుబడ్డాడని తెలిపారు. భద్రాచలం కు చెందిన సోడా రవి వద్ద గల నెలలో గంజాయిని కొనుగోలు చేసి వచ్చిన డబ్బులతో జల్సాలకు, గంజాయి క అలవాటు పడ్డాడని తెలిపారు. తక్కువ కాలంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్ రెండు రోజుల క్రితం సోడా రవి వద్ద 22 కిలోల గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాదుకు తరలించి సురేష్ విక్రయించేందుకు ద్విచక్ర వాహనంపై తెలుగకరువలో తరలిస్తున్నాడని తెలిపారు. పసిగట్టిన పోలీసులు సురేష్‌ను ప్రశ్నించగా హైదరాబాదుకు గంజాయిని తరలించి విక్రయిస్తానని వెల్లడించారని తెలిపారు. 22 కిలోల గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని, సురేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.

గంజాయిని ఎవరు విక్రయించిన, కొనుగోలు చేసిన చట్టరీత్యా శిక్షార్హులని హెచ్చరించారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకునేందుకు కృషిచేసిన ఎస్సై పవన్ కుమార్‌ను, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్స్ రాజుకుమార్, శ్రీకాంత్, యాకయ్యలను జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్యలు తదితరులను అభినందించారు.

సమగ్ర సర్వేను విజయవంతం చేయాలి : డీఆర్డీవో

నవతెలంగాణ-పాలకుర్తి



నవంబర్ 6 నుండి జరిగే సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధికుల గణనను విజయవంతం చేయాలని డీఆర్డీఓ పిడి, మండల ప్రత్యేక అధికారిణి వసంత సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమగ్ర కుటుంబ సర్వే పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి వసంత మాట్లాడుతూ ఒక్కో టీంకు 150 ఇండ్లు కేటాయించామని తెలిపారు. నవంబర్ 1, 2 తేదీలలో బీఎల్ స్టిక్కర్లు ఇండ్లను గుర్తించాలని సూచించారు. నవంబర్ 6 నుండి జరిగే సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధి కుల గణనను ప్రారంభించాలని సూచించారు. సర్వే ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని, ఒకరోజు 10 ఇండ్ల లోపు సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వేలో కుటుంబ నేపథ్యంతో పాటు పూర్తిస్థాయి వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఎంఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామల దీపావళి శుభాకాంక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



దీపావళి పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ప్రజలందరికీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ఎంపీ చామల ఆకాంక్షించారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాల్సిందిగా ఎంపీ చామల ప్రజలను కోరారు.

6 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో నవంబర్ ఆరవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్నట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే జనగామ పట్టణ ప్రజలు అందరు సహకరించాలన్నారు.నవంబర్ 6 నుండి 18వరకు జనగామ పట్టణంలో గల 1 నుండి 30 వార్డుల యందు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సర్వే అధికారులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ల్యాప్‌టాప్ కలిగి ఇంటర్నెట్ ఉన్న విద్యావంతులు డాటా ఎంట్రీ అభ్యర్థుల కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో కులగణన పై శిక్షణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ అలాగే కులగణనలో భాగంగా బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కష్ట కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, మండల అభివృద్ధి అధికారి కృష్ణమూర్తి, నోడల్ అధికారి వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షునిగా సుదర్శన్

నవతెలంగాణ-పాలకుర్తి



చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షునిగా పాలకుర్తి కి చెందిన కూరపాటి సుదర్శన్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుదర్శన్ పాలకుర్తిలో మర మగ్గాలపై వస్త్రాలు తయారు చేయిస్తూ, మండల పద్మశాలి సంఘం కోశాధికారిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు మార్గం సారయ్య, ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల పరమేశ్వర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

డీటీ మృతిపట్ల కలెక్టర్ సంతాపం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అనారోగ్యంతో మరణించిన రెవెన్యూ శాఖ అధికారి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ (డీటీ)గా విధులు నిర్వహిస్తున్న నవీన్ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి మృతుని నివాసానికి వెళ్లి నివాసానికి వెళ్లి నవీన్ భౌతిక కాయం పై పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సివిల్ సప్లై డీటీ ఇట్టబోయిన శ్రీనివాస్, ఇతర రెవెన్యూ ఉద్యోగులు, అధికారులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జనగామ



సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జనగామ సిఐ దామోదర్ రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం సిఐ స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ క్రైమ్ పెరిగిపోతుం దన్నారు.ఫోనుకు ఏదైనా మెసేజ్ కు కానీ, ఫోన్ కాల్ గాని వస్తే దానికి స్పందించే ముందు అప్రమత్తంగా ఆలోచించుకొని ప్రవర్తించాలన్నారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదన్నారు. నగదు లావాదేవీలను బ్యాంకు ద్వారా నిర్వహించుకోవాలన్నారు. అనుమానాస్పద కాల్‌లు, నంబర్లపై పోలీసులకు రిపోర్ట్ చేయాలన్నారు. కేవైసీని వ్యక్తిగతంగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు అని సూచించారు. వాట్సాప్ ద్వారా మీకు తెలియని వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అని మాట్లాడితే అతను సైబర్ నేరగాడుగా భావించి తమకు సమాచారం అందించాలన్నారు.

తెలియని వెబ్సైట్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకండి అన్నారు. ఎవ్వరో మనకి పరిచయం లేని వ్యక్తి ఫోన్ చేసి మీకు ఏదో లాభం/నష్టం ఉంది అని చెప్తే నమ్మవద్దన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ కు సంబంధించిన ఫిర్యాదును 1930కు కాల్ చేయాలని సూచించారు. అత్యవసర సందర్భాల్లో డయల్ 100 ను వినియోగించుకోవాలన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఏఎంసీ చైర్‌పర్సన్ జాలుకుంట్ల లావణ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకొని మద్దతు ధర పొందాలని స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జాలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి కోరారు. చిల్పూర్ మండలం మల్కాపూర్, నష్కల్ గ్రామాలల్లో ఐకెపి మహిళా సంఘాల గంగ,యమున, క్రిష్ణవేణి, ప్రగతి, సీతారామ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనలతో మార్కెట్ పరిధిలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి, మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాల్ని అందుబాటులో ఉంచామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, ఏఈఓ, బూర్గ నరసింహ, వినయ్, సీసీలు గట్టుశ్రీనివాస్, రమాదేవి మహిళాసంఘాల ప్రతినిధులు ప్రియాంక, సంధ్య, రేణుక, రాధిక, భాగ్యలక్ష్మి, సునీతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5

మహబూబాబాద్

గురువారం అక్టోబర్ 31, 2024 www.navatelangana.com

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బయ్యారం:

తెలంగాణ రాష్ట్రంలో రూ.8200 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని బుధవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు, విద్యాశాఖ మంత్రిని నియమించాలని, మండల కేంద్రంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లను పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. ఈవిషయంపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బానోత్ సింహాద్రి, భూక్యా రాజేష్, మండల నాయకులు వంశి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' వార్తా కథనానికి స్పందన

స్పందించిన సీసీఐ అధికారులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

నవతెలంగాణ వార్త కథనానికి సివిల్ సప్లై అధికారులు స్పందించి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డితో సీసీఐ పత్తి కొనుగోళ్లకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేసముద్రం మండల కేంద్రంలోని జాతీయ వ్యవసాయ మార్కెట్‌కు సీసీఐ కొనుగోళ్లు చేయడానికి సీసీఐ ఇన్‌ఛార్జ్ సింహాద్రినాయుడు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిలను కలిసి సీసీఐ కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈసందర్భంగా సింహాద్రి నాయుడు మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా పత్తి 8 నుండి 12 శాతం వరకు తేమ ఉన్నా కొనుగోలు చేస్తామని,12 ఆపైన తేమ శాతం ఉన్నట్లయితే కొనుగోలు చేయమని స్పష్టం చేశారు. పత్తిలో చెత్త చెదారం లేకుండా అదే విధంగా పత్తిని ఆరబెట్టి మార్కెట్ తీసుకురావాలని ఆయన సూచించారు. అంతేకాకుండా పత్తిని ఆరబెట్టి తీసుకువస్తే 8 నుండి 12 శాతం తేమ ఉన్నట్లయితే ఎంత పత్తి అయినా తీసుకోవడానికి సీసీఐ సిద్ధంగా ఉందని తెలిపారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో రెండు పత్తి కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయడానికి మార్కెట్ చైర్మన్‌తో సంప్రదింపులు జరిపి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక కార్యదర్శి అమరలింగేశ్వరరావు, డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఓలం రమేష్, రైతు సంఘ నాయకులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నున్నా నారాయణ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాద్ 4 వార్డు పరిధిలోని నున్నా నారాయణ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. బుధవారం కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ నున్నారాయణ నగర్‌కాలనీ సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన కాలనీలో పారిశుద్యం పేరుకపోయి ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు వెలసి దోమలు స్వైరవిహారం చేస్తున్నందున కాలనీ ప్రజలందరూ విష జ్వరాల బారిన పడుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీలో మట్టి తీసి బ్లీచింగ్ చల్లి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, గుంతలను పూడ్చాలని లేని ఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఎండి రజాక్, జనగాం సైదులు, బోనగిరి దేవేందర్, బుల్లెద్దు మధు, తదితరులు పాల్గొన్నాం

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల:

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని నవంబరు 5,6 తేదీలలో హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే రిలే నిరహారదీక్షలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి లు కోరారు. ప్రతినెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పురవీధులలో డప్పులు కొడుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 51ని వెంటనే సవరించాలని, ప్రతి కార్మికుడికి రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా కల్పించాలని, కార్మికులందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, కారో బార్, బిల్ కలెక్టర్లను సహ కారదర్శులుగా నియమించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడు చనిపోతే రూ.30 వేలు ఖర్చులకు ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి పంచాయతీ నిధుల నుండి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాస్, ఎస్డీ దస్తగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయకులు, కార్మికులు టి.రమేష్, టి.విజయ, దేవిలాల్, కృష్ణ, దయాకర్, వెంకటేశ్వర్లు, సైదులు, సువర్ణ, భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



నవతెలంగాణ-గూడూరు

జిల్లాలోని గార్ల మండలం సీతంపేట గ్రామంలో ఈనెల 20వ తేదీన అతి దారుణంగా ఇంట్లో హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే కఠిన కారాగార శిక్ష పడేవిధంగా చూడాలని ప్రభుత్వ అధికారులను ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేశారు బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్ మాట్లాడుతూ గుమ్మడి మహేష్ హత్య హేయమైన చర్య అన్నారు. హత్యపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, నిగ్గు తేల్చే విధంగా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ అధికార యంత్రాంగం, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు దారం సాంబరాజు, పూణెం జనార్ధన్, దారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

పాఠశాలల్లో ఎంఈవో తనిఖీ..



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాల నీలో గల ప్రాథమిక పాఠశాలను, దుబ్బ తండాలో గల డీఎస్‌టీపీఎస్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యా లు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్‌నగర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, డీఎస్‌టీపీఎస్ దుబ్బ తండా ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్‌పీ ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక ఆర్థిక సర్వేకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-గార్ల:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో చేపట్టనున్న సాంఘిక, ఆర్థిక సర్వే చేయడానికి ప్రజలు సహకరించాలని సీఈవో పురుషోత్తం, డిప్యూటీ సీఈవో నర్మదలు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం తహశీల్దారు రవీందర్, ఎంపీడీవో మంగమ్మల అధ్వర్యంలో సర్వే చేపట్టున్న ఎన్యూమరేటర్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో సర్వే కు సంబంధించిన పలు అంశాలలో శిక్షణ కల్పించారు. ఈశిక్షణ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీపీవో హరిప్రసాద్, మండల అధికారులు సజన్ స్వరూప్, నరేందర్, రామకృష్ణ, సౌందర్య పంచాయితీ కార్యదర్శులు, సీసీలు, ఫిల్డ్ అసిస్టెంట్ లు, గ్రామ దీపికలు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి..



ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బయ్యారం పీఏసీఎస్ సహకారంతో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో పీఏసీఎస్ (సబ్‌సెంటర్) ఎరువుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యేతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గంధంపల్లిలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘ అధ్యక్షులు చింతనూరు భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర దుర్గ రావులను భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గౌడ కుల పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే కనకయ్య ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 19 కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా అందించారు. బయ్యారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ముల్పూరి సత్యనారాయణ (చంటి) కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా చంటి చిత్ర పటానికి నివాళులర్పించారు. కొత్తపేట గ్రామంలో ఇటీవలే మరణించిన మరికంటి శేఖర్ దశ దిశ కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కేంద్రంలో స్థానిక శ్రీకోదండరామస్వామి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అమలుపరిచే పథకాలన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, పార్టీని కష్టపడి బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోండి, అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, చాగర్లమూడి భాస్కర్, జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, రాసమళ్ళ నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్



నవతెలంగాణ-మరిపెడ

ఒకే దేశం ఒకే ఓటు నినాదంతో బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్‌లో మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్యతో కలిసి సాధుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా లాంటి దేశంలో అధ్యక్ష పాలన కొనసాగిస్తుండగా దేశంలో అధ్యక్ష పాలన కొనసాగించడానికి గల్లి నుండి ఢిల్లీ దాకా జమిలి ఎన్నికల నినాదాన్ని లేవనెత్తినట్లు తెలిపారు. ఎన్నికల్లో భారీ ఖర్చు తగ్గించడానికి ఎన్నికలు తీసుకొస్తున్నామని చెప్తున్నప్పటికీ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ దేశంగా భారతదేశాన్ని మార్చాలని ఉద్దేశంతో నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం తెలపడం నిజంగా సిగ్గుచేటన్నారు. అంతేగాక భారతదేశంలో మణిపూర్ రాష్ట్రంలో గత సంవత్సరం నుండి రెండు తెగల మధ్య జరిగిన తగాధను రాష్ట్రం అల్లకల్లోలం అవుతుండగా కనీసం ఆ రాష్ట్రాన్ని సందర్శించడానికి మొఖం చూపని నరేంద్ర మోడీ దేశంలో మత ఘర్షణలు విదేశాలను రెచ్చగొట్టడంలో ముందున్నారని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మత ఘర్షణలను సృష్టించడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో భారత ప్రజాస్వామ్య లౌకికవాదాన్ని కాపాడడం కోసం వామపక్షాలు, లౌకిక శక్తులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ నాటికి సంవత్సరం పూర్తి చేసుకుంటుందన్నారు. ఉచిత బస్సు, ఉచిత కరెంటు, తదితర అంశాలు మినహా ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ధైర్యం చేయలేక పోతుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, ఉచిత గ్యాస్ కనెక్షన్లు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ.12000 ఇస్తామన్నారు, ఆసరా పింఛన్లు 4 రూ.వేలకు పెంచుతామన్నారు. వాటిని అమలు చేయకుండా కాలం గడుపుతుందని ఆరోపించారు. జిల్లాలో సీపీఐ(ఎం) మహాసభలు జరుగుతున్న సందర్భంగా అన్ని మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభలు నవంబర్ 16 17 తేదీలలో డోర్నకల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈమహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మండల నాయకులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, గుండగాని మధుసూదన్, కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ అభివృద్ధికి సహకరిస్తాం..

నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్‌తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు భరోసా ఇచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్‌లు ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్‌తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్‌ను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛాంబర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని, తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని



కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేపూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలి



సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోఅధ్యక్షతన 24-25, సంవత్సరం వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అందుకు సంబంధించి ఐకేపీ-64, సహకార శాఖ-153, గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్-11, ఇతరులు 6 మొత్తం-234 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపామని, సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేయనున్నట్లు, ప్రభుత్వ సూచనల మేరకు మాయిశ్చర్ వచ్చేంతవరకు చూసి కేంద్రాలకు దాన్యం తీసుకు రావాలన్నారు. టార్పాలిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలని జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతుకు వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి అవగాహనను కల్పించాలని తద్వారా వెంట వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్టేషన్, రెవెన్యూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీహెచ్‌వో మరియన్న, వ్యవసాయశాఖ ఏడీ మురళి, లీగల్ మెట్రోలజీ విజయ్ కుమార్, ఆర్టీవో సాయిచరణ్, మెప్మా పీడీ విజయ, డీఎం మార్కెటింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డికి మున్సిపల్‌చైర్మన్ వైస్‌చైర్మన్‌ల పరామర్శ



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియో జక వర్గ ఇన్‌ఛార్జ్ హను మాన్ల ఝాన్సీరెడ్డిని మున్సిపల్ చైర్మన్ రామ చంద్రయ్య బుధవారం పరామ ర్శించారు. ఇటీ వల షాపింగ్ మాల్ ప్రా రం భోత్సవంలో ప్రమా దంలో గాయపడి హైద రాబాద్ బంజా రాహిల్స్ స్వగృహంలో విశ్రాంతి తీ సుకుంటున్న విషయం విధితమే. తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైస్ చైర్మన్ జనుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, భూసాని రాములు పాల్గొన్నారు.

కోతకు సిద్ధం.. కొనుగోళ్లే ఆలస్యం..!

నవతెలంగాణ- ఇనుగుర్తి

కోత దశకు చేరిన వరి పంట పసిడి రంగు లోకి మారి కనువిందు చేస్తుంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈసారి పంట చేతికందాలని రైతులు ఆశిస్తున్నారు. ఇనుగుర్తి మండలంలో 4వేల ఎకరాల్లో వరి సాగు అయిందని ఏవో భూక్య మహేందర్ చెప్పారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కోతలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల కొరకు 'నవతెలంగాణ' ఏవోను వివరణ కోరగా వచ్చేనెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



దీపావళి క్రాకర్స్ షాపులకు విద్యుత్ అనుమతులు లేవు

విద్యుత్ శాఖ ఎడీ చలపతిరావు



నవతెలంగాణ-తొర్రూరు

దీపావళి పండుగ సందర్భంగా తొర్రూర్ పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటుచేసిన క్రాకర్స్ షాపులకు ఎలాంటి విద్యుత్ అనుమతులు ఇవ్వలేదని విద్యుత్ శాఖ ఏడి చలపతిరావు స్పష్టం చేశారు. పట్టణంలో 9 క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, వారు తప్పకుండా విద్యుత్ అనుమతులు తీసుకోవాలని లేకుంటే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇలాంటి షాపులు ఏర్పాటు చేయాలంటే ఫైర్‌స్టేషన్, పోలీస్‌స్టేషన్, మున్సిపల్ కార్యాలయం అనుమతులతో ఎన్‌వోసీ తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనుమతులకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అప్పుడు కలెక్టర్ అన్ని పరిశీలించి అనుమతులు ఇస్తారు. ఇలాంటి అనుమతులు ఏమీ లేకుండా షాపులు ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. అలాగే ఇష్టం వచ్చిన రేట్లు అమ్మి మాజేబులకు చిల్లులు పెడుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. క్రాకర్స్ దుకాణాల ఏర్పాటుపై జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి అనుమతులు తీసుకునేలా చేయాలని, అలాగే ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గిరిజనేతరులకు సమాన హక్కులు కల్పించాలి

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులు (నాన్ ట్రైబల్స్)కు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని స్థానిక తహసిల్దార్ శ్వేత కు నాన్ ట్రైబల్స్ కమిటీ పక్షాన వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో కన్వీనర్ కత్తి స్వామి మాట్లాడుతూ గూడూరు తో పాటు ఇతర ఏజెన్సీ గ్రామాలలో ఏజెన్సీ చట్టాలు అమలు కాకముందు నుండి నివసిస్తున్న బీసీ, ఎస్సీ, ఓసి మైనారిటీలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని, రాజ్యాంగం కల్పించిన క్లాస్ 5,6 షెడ్యూల్‌లో గిరిజనేతరులకు కూడా హక్కులు పొందుపరచబడి ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపరిచి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించి గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా సమాన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాన్ ట్రైబల్స్ కమిటీ నాయకులు మేరెడ్డి సురేందర్, కాలసాని వేణు మాధవరెడ్డి, పాండవుల మల్లయ్య, నూకల ఉపేందర్, రూపురెడ్డి వెంకటరెడ్డి, పడాల నాగరాజు, ఎండి కరీం, వల్లపు శ్రీనివాస్, కుండే కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల నిరసన



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి రైతు వేదికలో నేలపై కూర్చొని బుధవారం నిరసన వ్యక్త చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్ చంద్ర వినయ్ వర్మలు మాట్లా డుతూ గత నెల రోజులుగా వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ సర్వే ను బైకాట్ చేసినందుకుగాను, ప్రభుత్వ ఉన్నతాధికారులు గత మంగళవారం అకారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మాతోటి మిత్రులను సస్పెండ్ చేశారని, ఈసస్పెండ్‌లను నిరసిస్తూ, ఏఈఓల సమస్య ల సాధన అడ్‌హక్ కమిటీ ఉన్నతధికారులతో జరిపిన చర్చలలో భాగంగా మాతోటి ఏఈఓ మిత్రుల సస్పెన్షన్ వెంటనే రివోక్ చేసి డిజిటల్ క్రాప్ సర్వే పై సోమవారం చర్చలకు పిలుస్తామని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు మాట ఇచ్చి సస్పెన్షన్లను ఎత్తివేయకపోగా, మళ్లీ అదే కక్ష సాధింపు చర్యలకు దిగుతున్న తరుణంలో రైతు నేస్తం ప్రోగ్రాంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామన్నారు. ఇకనైనా వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే డిజిటల్ క్రాప్ సర్వేను అన్యాయంగా ఏఈఓ లపై రుద్దలానే ఆలోచనలను మానుకొని, ఇప్పటికే అధిక పని భారంతో సతమతమవుతున్న ఏఈఓల యొక్క క్షేత్ర స్థాయి సమస్యలపై భరోసా కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయవిస్తరణ అధికారులు. మానస, ఆమనిలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని తొర్రూరు మండల మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యుత్ చార్జీలను పెంచకుండా నిలుపుదల చేసినందుకు బుధవారం రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా తొరూరు పట్టణంలో బాంబులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై రూ.18500 కోట్ల భారం మోపి విద్యుత్ చార్జీలు పెంచుటకు ఈఆర్‌సీని అనుమతిని కోరగా దీనిపై రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, విధానసభ ప్రతిపక్ష నేత మధుసూదనాచారి,ముఖ్య నాయకులు పబ్లిక్ హియరింగ్‌లలో ఈపెంపుదల రాష్ట్ర పేద ప్రజలపై పెనుభారం అవుతుందని, ధరలు పెంచవద్దని సవివరంగా వివరించగా ఈఆర్‌సీ విద్యుత్ ధరల పెంపునకు అనుమతి నిరాకరించి ప్రజలకు న్యాయం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఈవిషయంపై స్పందించి ధరల పెంచకుండా నియంత్రించినందుకు పార్టీ కార్యాలయం వద్ద బాణ సంచాలు కాల్చి సంబరాలు జరిపి ప్రజల కోసమే బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు, కాలునాయక్, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, చెకిలేల మణిరాజ్, తూర్పాటి రవి, పేర్ల జంపా, గ్రామాల ఇన్‌ఛార్జ్‌లు లేగల వెంకటరెడ్డి, ఈసపెల్లి శ్రీను, రాయిచెట్టు వెంకన్న, మహంకాళి భూపతి, జనార్ధన్, రాజు, గుగులోతు రమేష్, మయూరి వెంకన్న, భూసాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని ఎంపీడీవో వేణుమాధవ్, తహశీల్దార్ వీరగంటి మహేందర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో నియమించిన ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి, ప్రభుత్వం అందించిన నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. నవంబర్ 6 నుంచి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్ర స్థాయిలోపకడ్బందీ గా నిర్వహి స్తామని చెప్పారు. ఆయా శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | అక్టోబర్ 31 2024 | www.navatelangana.com

నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ



డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసమానతల చీకట్లను పారదోలి తోటి వారి జీవితాల్లో వెలుగులు పంచేలా దీపావళి పండుగ జరుపు కోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నియంతృత్వ చీకట్లను తరిమి ప్రజాస్వామ్య వెలుగులు పూయించిన ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టుగానే ఒకరికొకరు చేయుతగా నిలిచి ప్రజా ప్రభుత్వ లక్ష్యమైన సకల జనుల సంక్షేమానికి, తెలంగాణ ప్రగతికి పాటు పడాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈసందర్భంగా ఆయన కోరారు.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డిని గెలిపిద్దాం: పీఆర్‌టీయూ

నవతెలంగాణ-కొత్తగూడ

వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తగూడ మండల పరిధిలోని వివిధ పాఠశాలలు పింగళి శ్రీపాల్‌రెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను వెంటనే చెల్లించాలని. పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాల ఉద్యోగులకు మినిమం స్కేల్ వర్తింప చేయలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్ప చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సువర్ణ పాక క్రిష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం బాబురావు, కార్యదర్శి వాసం పాపయ్య, జిల్లా కార్యదర్శి పెనక రామస్వామి, మండల అసోసియేషీట్ అధ్యక్షుడు జాడి ప్రభాకర్, ఆలూరి శంకరయ్య సంఘం ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు..

స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-గూడూరు



రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.6,200 కోట్లు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా నాయకులు బానోత్ కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం గూడూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస మౌళిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నవీన్, ప్రవీణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ



ఉమ్మడి మండలంలో గ్రామాల అభివద్ధి కోసం గ్రామ పంచాయతీల వారీగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరి అయిన లక్షలాది రూపాయలను ఎలాంటి అభివృద్ధి పనులను చేయకుండా అక్రమంగా దోపిడీ చేసిన గుత్తే దారులు నిధులను పంచాయతీ కార్య దర్శులు, ఈజీయస్ ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, పీఆర్ ఏఈ, ఐటీడీఏ ఏఈలు కలసి దోచుకోవడం గ్రామ ప్రజా అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదని, గత రెండు రోజులుగా జరిగిన సామాజిక తనిఖీల్లో 24 గ్రామ పంచాయతీల్లో భారీ ఎత్తున అవినీతి బాగోతం బట్టబయలైనా ఉన్నతాధికారులు అవినీతికి కారుకులైన అధికారులను సస్పెండ్ చేయకుండా కేవలం కంటితుడుపు చర్యగా రీకవరీ పేరిట చేతులు దులుపుకోవడం విచారకరంగా ఉందని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. దోపిడీ దారులకు కొమ్ము కాస్తున్న పంచాయితీ రాజ్ ఏఈ, ఐటీడీఏ ఏఈ, ఈజీఎస్ ఎపీవో టెక్నికల్ అసిస్టెంట్‌లను తక్షణమే బదిలీ చేయాలని, పంచాయతీ కార్యదర్శులను సైతం ఈమండలంలో లేకుండా బదిలీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

పత్తిపాక రహదారి పనులు చేయించండి

ఎమ్మెల్సీకి మొర పెట్టుకున్న స్థానిక ప్రజలు
మున్సిపాలిటీలో ప్రత్యేక సమీక్ష
తక్షణమేపనులు ప్రారంభించండి
అదనపు కలెక్టర్, కమిషనర్‌కు ఎమ్మెల్సీ సూచన

నవతెలంగాణ- మహబూబాబాద్

అసంపూర్తిగా రహదారి పనులు.. ఎక్కడి మట్టి అక్కడే.. ఎటు చూసినా గుంటలు... అసంపూర్తిగా మురికి కాలువలు...రహదారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు.. రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు.. ద్విచక్ర వాహనదారులు సర్కస్ ఫీట్లు... సగం కూల్చిన గృహాలు.. తలుపులేని గదులు... కూల్చిన గృహాలకు చాపలు పరదాలే గోడలు... మెట్లు కట్టుకోలేని గహాలు.. ఇంట్లోకి మురికి నీరు.. సాయి బాబా గుడి ముందు బురద నీటి ప్రవాహం... వర్షం వస్తే ఆ రహదారి చిత్తడే.. కాలు పెట్టే సందు లేదు.. వాహనం వెళ్లే దారి లేదు.. రోడ్డుపై అడ్డంగా శిధిల వాహనాలు.. కూలిన గృహాలు... ఇది మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి రజాలుపేట గ్రామానికి వెళ్లే రహదారి దుస్థితి. గత నాలుగు సంవత్సరాల నెహ్రూ సెంటర్ నుంచి రజాలుపేట వరకు సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేశారు గతంలో 20 ఫీట్లు ఉన్న రహదారిని 66 ఫీట్ల వెడల్పుకు రూపకల్పన చేశారు. రోడ్డు వెడల్పు లో భాగంగా ఇరువైపుల గహాలను కూల్చి వేశారు. రహదారి పనులు ముందుకు సాగక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈరహదారిలో ఐదు ఆరు కుటుంబాలు కోర్టుకు వెళ్లడంతో రోడ్డు విస్తరణ ఆగినట్లు అధికారులు చెప్తున్నారు.

25 గ్రామపంచాయతీలకు ఇదే రోడ్డు..

ఈరహదారిలో ఉన్న 25 గ్రామపంచాయతీల ప్రజలకు ఇబ్బంది పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లకు, రేషన్ షాపులకు వెళ్లడానికి ఇబ్బందులు పడు తున్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ



పరిధిలో సగం పైగా జనాభా విస్తరించి ఉన్న రాజాలిపేట, బాబునాయక్‌తండా, సంక్రియతండా, మంగ లికాలనీ, వినాయక నగర్, పులిగోపాల్‌రెడ్డి నగర్, మార్వాడి బజార్, డాక్టర్స్ స్ట్రీట్ సాయిబాబా టెంపుల్ వీధి, వెంకటేశ్వరబజార్, ఐఎంఏ హాల్, కష్ణవేణి పాఠశాల యూపీఎస్ పాఠశాలను, ఎన్‌పీడీసీఎల్ ఏఈ ఆఫీస్, గిరిజన ఆశ్రమ పాఠశాల జ్యోతి బా పూలే గురుకులం, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, గోశాల పత్తిపాక సబ్ స్టేషన్ తో పాటు ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులు, కొరియర్ సెంటర్లు సాయిబాబా దేవా లయం తోపాటు మల్యాల గ్రామంలో 155 ఎకరాల ప్రభుత్వ భూమిలో విస్తరించి ఉన్న కషి విజ్ఞాన కేంద్రం చెన్నారెడ్డి వెంకటరెడ్డి ఉద్యానవన కేంద్రానికి ఇదే ప్రధాన రహదారి కావడం గమనార్హం.

ప్రభుత్వం మారినా రోడ్డు వేయలేదు..

గత ప్రభుత్వంలో మంజూరైన ఈ రహదారి ఎక్కడ వేసిన అక్కడే ఉండిపోయింది. రాష్ట్రంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వాలు మారిపోయాయి. గతంలో ఉన్న ఎంపీ కవిత ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఓటమి బాట పట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎంపీగా బలరాంనాయక్,ఎమ్మెల్యేగా మురళీనాయక్‌లే గెలుపొందారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరి 9 నెలలు కావస్తున్నా రోడ్డు పనులు ఇంచు కూడా ముందుకు సాగలేదు. ఎవరికి చెప్పాలో అర్థం కాక ఆ ప్రాంత ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు

ఎమ్మెల్సీకి మొరపెట్టుకున్న స్థానిక ప్రజలు

మహబూబాబాద్ పట్టణంలో గత నాలుగు సంవత్సరాలుగా నలుగుతున్న రోడ్డును బాగు చేయించాలని రోడ్డు నిర్మాణ పనులు వేగం చేయండి మహాప్రభో మాకు రోడ్డు వేయించండని పత్తిపాక వెళ్లే రహదారి ప్రజలు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావుకు మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్సీ తక్షణమే చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, నాయకులు మారినేని రఘు, సీహెచ్.రంగన్న, జి.రాజశేఖర్, జెర్రిపోతుల వెంకన్న, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మంగళంపల్లి కన్నాల తో కలిసి ఆ రోడ్డును సందర్శించారు నెహ్రూ సెంటర్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు నడుచుకుంటూ వెళ్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికి నీటిని పందుల విహారాన్ని రోడ్ల గుంతలను పరిశీలించారు. ఈ రోడ్డు సమస్య పరిష్కరించేందుకు తక్షణమే మున్సిపాలిటీలో సమావేశం ఏర్పాటు చేయాలని కమిషనర్ నోముల రవీందర్‌ను ఎమ్మెల్సీ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

తక్షణమే పనులు చేపట్టండి: ఎమ్మెల్సీ

మహబూబాబాద్ పట్టణంలో నెహ్రూ సెంటర్ నుంచి రజాల్‌పేట వరకు ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అధికారి యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ రోడ్డు పరిస్థితి గత నాలుగు సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉందని, పిల్లలు మహిళలు ఆ రోడ్డుపై నరిచే పరిస్థితి లేదన్నారు. వాహనాలపై వెళ్లాలంటే సర్కస్ఫీట్ చేయాల్సి వస్తుందన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో రోడ్డు ఇలా ఉండడం దురదష్టకరమన్నారు. ఇందులో అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్,, కమిషనర్ ఆధ్వర్యంలో తక్షణమే పనులు చేపట్టాలని, కాంట్రాక్టర్‌ను పిలిపించి మాట్లాడాలని, అన్ని శాఖల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రోడ్డు పనులు ప్రారంభించారని ఎమ్మెల్సీ తెలిపారు.

మాలల పాదయాత్రను విజయవంతం చేద్దాం

జేఎంఎం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్

మరిపెడలో పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ

మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలాగా న్యాయస్థానాలను చేతుల్లో ఉంచుకొని దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుందని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మండిపడ్డారు. బుధవారం మరిపెడ మండలంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జాతీయ మాల మహానాడు తలపెట్టిన 'మాలల మహా పాదయాత్ర' పోస్టర్‌ను అయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్ తో కలిసి మాట్లాడుతూ దళితులను విచ్ఛినం చేసే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలను వర్గీకరించొద్దని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మానుకోట జిల్లాలో పాదయాత్ర మరిపెడ మండల కేంద్రానికి ఈనెల 31న(గురువారం) సాయంత్రానికి చేరుకుంటుందని, జిల్లాలో మూడు రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని, మాలలు వర్గీకరణను వ్యతిరేకించే శక్తులంతా కదలి వచ్చి స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.

ఈపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాల జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, మండల నాయకులు మెరుగు సంజీవ, మండల నాయకులు బెస్తం సంజీవరావు, ఉద్యోగుల సంఘం నాయకులు సంకి ఏసుదాసు, కామండ్ల వెంకన్న, కాపర్తి వీరన్న, బల్లెం రమేష్, బల్లెం అప్పయ్య, గుమ్మడి రమేష్, గుమ్మడి అక్షిత్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నీటిని నిలువ చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

భూగర్భ జల శాఖ అధికారులు శ్రీనివాస్, రామకృష్ణ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూమిపై అత్యంత విలువైన నీటిని నిలువ చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని భూగర్భ జలశాఖ అధికారులు శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూగర్భ జలాల అభివృద్ధి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. భూమిపై ఉన్న 71శాతం నీటిలో2 శాతం మాత్రమే ఉపయోగకరమైన నీరు అని నీటిని వృథా చేసి ఆపదలో పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భజల శాఖ అధికారులు శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ రామకృష్ణ, సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో ఫౌండర్ రాజ్ కమల్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకట స్వామి, చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ ఆర్డినేటర్ గుర్రం తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు శాంత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శిరీష, ఇనుగల అశోక్ బలగూరి వెన్నెల కవిత స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో కొందరు వ్యక్తులు కోడి పందాలు ఆడు తున్నారు. నమ్మదగిన సమాచారం తో ఎస్ఐ కే పవన్ కుమార్ తన సిబ్బందితో రాపల్లికోట గ్రామ శివారులో తనిఖీ చేపట్టారు. కొంత మంది కోడి పందాలు ఆడుతూ కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిలో నలుగురిని పట్టుకొని వారి నుండి 2,510 రూపాయలు, 2 కోళ్ళు, 2 కోడి కత్తులు స్వాధీనం చేసుకొని , నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.



దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ... పలు సూచనలు చేశారు. బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చు విధంగా చూడాలని సూచించారు. బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, పురపాలక మరియు పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌లో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, వాహన దారులు బాణసంచా దుకాణాలకు దూరంగా పార్కింగ్ చేయాలని సూచించారు. ఏదేని ప్రమాదం వాటిల్లితే తక్షణ చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక వాహనాలు, ఇసుక మరియు నీళ్ల డ్రములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలను, కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



పాఠ్యపుస్తకాలను ఎంఈఓ పంపిణీ


నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో నున్న మండల వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి శంకరయ్య గారిచే వివిధ పాఠశాలలకు రెండో విడత ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఎంఈఓ శంకరయ్య మాట్లడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని కోరారు. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యా సంవత్సరానికి ముందుగానే పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్ళు కళ్యాణి,సరావత్ సుల్తానా ఉపాధ్యాయులు సారంగపాణి, శరత్, రాజుకుమార్ పాల్గొన్నారు.

దాతల కోసం ఎదురుచూపు !

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ మండల కేంద్రంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి చిట్యాల మండలంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో 7వ తరగతి చదువుతుంది. మహాలక్ష్మి గత ఆగస్టు నెల నుండి జాండీస్ వ్యాధితో బాధపడుతుంది. ఈ క్రమంలో హనుమకొండలోని అభయ హాస్పిటల్ లో వారం రోజుల పాటు అడ్మిట్ అయి చికిత్స తీసుకున్నానంతరం కాస్త జాండీస్ తగ్గిందనిహాస్పటల్ బృందం తెలుపగా డిశ్చార్జ్ అయ్యారు. డిశ్చార్జ్ అనంతరం తల్లిదండ్రుల పర్యవేక్షణలో కొన్ని రోజుల పాటు ఇంటి వద్దనే ఉండగా, తదనంతరం మహాలక్ష్మి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా హైదరాబాద్ రెయిన్బో హాస్పిటల్ బంజారా కు తీసుకువెళ్లారు. రెయిన్బో హాస్పిటల్ వైద్య బృందం మహాలక్ష్మిని పరీక్షించి డికాంపెన్సటేడ్ లివర్ డిసీస్ కి గురైనట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం మహాలక్ష్మి కోమాలో చావు బ్రతుకుల మధ్యలో కొట్టుమిట్టాలాడుతుందని, వైద్యం కోసం 22 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్న విషయాన్ని హాస్పటల్ వాళ్ళు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి దిక్కుతోచని సమయంలో ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తూ, తమ బిడ్డని రక్షించండి అంటూ ప్రాధేయ పడుతున్నారు. సహాయం చేయవలసిన దాతలు 9701329434లేదా9849639691లో సంప్రదించాలని వేడుకుంటున్నారు.



సామాజిక సర్వేపై శిక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపురం మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో బుధవారం సామాజిక ఆర్థిక సర్వే పై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు, ఏఈవోలు, స్వశక్తి మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ ప్రసాద్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తల్లికి బాలుడి అప్పగింత

నవ తెలంగాణ-మొగుళ్ళపల్లి

హాస్టల్ నుండి తప్పించుకొని తిరుగుతున్న అబ్బాయిని స్థానిక పోలీసులు తల్లికి అప్పగించిన సంఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.మండలకేంద్రంలో గుర్తు తెలియని అబ్బాయి తిరుగుతుండగా అనుమానం వచ్చిన పి ఎల్ వి మంగళపల్లి శ్రీనివాస్ అబ్బాయిని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ కి అప్పగించాడు. ఎస్సై బి అశోక్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ వెంకటరత్నం అబ్బాయిని వివరాలు అడుగగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం, కొలనూరు గ్రామం బాలుడు మాటూరి అక్షిత్ కుమార్, తండ్రి (లేట్) విజయ్ అని ప్రస్తుతం జమ్మికుంట మండలంలోని విద్యోదయ హై స్కూల్ లో చదువుకుంటున్నానని హాస్టల్ నుంచి తప్పించుకొని వచ్చానని వివరాలు తెలిపారు. ఏ ఎస్ ఐ రత్నం అబ్బాయి తల్లికి సమాచారం ఇవ్వగా అబ్బాయి తల్లి పోలీస్ స్టేషన్ కు రాగా అబ్బాయిని క్షేమంగా తల్లికి అప్పగించారు.

విజయానికి ప్రతీక దీపావళి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతి, కుల, మత, వర్గ విబేధాలను విస్మరించి అందరూ సమైక్యంగా జరుపుకునే పండుగ దీపావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజున లోకానికి వెలుగు వచ్చిందనే సంతోషంతో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. మరోపక్క లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి ఈ రోజున ప్రజలు ఆనందోత్సహాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతోం ది. ఏదిఏమైనా విజయానికి ప్రతీకగా చెప్పుకునే దీపావళి పండుగ ఘనంగా జరుపుకునేందుకు మండల ప్రజలు సిద్ధమ య్యారు. అయితే, గురువారం నరక చతుర్దశి కాగా, కొత్త అల్లుళ్లను అత్తగారింటికి ఆహ్వానించారు. పలువురు నోములకు ఏర్పాట్లు చేసుకున్నారు.దీపావళి అనగానే పిండి వంటలు,కొత్త బట్టలతోపాటు టపాకాయలు గుర్తుకొస్తాయి.చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ టపాకాయలు కాల్చేందుకు సిద్ధమయ్యారు.మండల వ్యాప్తంగా బాణసంచా షాపులు ఏర్పాటు చేయగా అమ్మకాలు బుధవారం సాయంత్రం నుంచే జోరందుకున్నాయి.అలాగే ఇళ్ల ఎదుట వెలిగించే ప్రమీదలను కూడా ప్రధాన రహదారుల వెంటా అమ్ముతున్నారు.



మార్కెట్ అంతా సందడి....

దీపావళి పండుగ సందర్భంగా మార్కెట్లో సందడి నెలకొంది. ప్రమిదలు, పూలు, బాణసంచా కొనుగోళ్లకు వచ్చిన వారితో రహదారులు కిక్కిరిసి కనిపించాయి. ప్రధానంగా వస్త్ర దుకాణాల్లో కూడా రద్దీ నెలకొంది. ఇంకొందరు దీపావళికి ఇంట్లో ఏదైనా కొత్త వస్తువు కొనుగోలు చేయాలనే ఆనవాయితీ పలువురికి ఉండటంతో కంపెనీలు ఆఫర్లు ప్రకటించాయి.

అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేయొద్దు

నవతెలంగాణ - పర్వతగిరి

దీపావళి పండుగను పురస్కరించుకుని అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు జరుపొద్దని పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజల భద్రతను ద ష్టిలో ఉంచుకొని దుకాణాదారులు,ఎవరైనా కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదన్నారు.ఒకవేళ అనుమతి లేకుండా బాణాసంచా నిలువచేసిన లేదా విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని చెప్పారు.బాణాసంచా నిలువ మరియు అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని ఎస్సై కోరారు.



రాయపర్తి : అనుమతులు లేకుండా బాణాసంచాలు, ప్రమాదకర టపాసులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఎస్సై ఒక ప్రకటన విడుదల చేశారు. అనుమతి గల దుకాణదారులు ఫైరు, సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలి అని తెలిపారు. అనుమతిలో పేర్కొన్న విధంగా అన్ని రకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు, పరికరాలు ఉండేవిధంగా చూసుకోవాలి అని వివరించారు. దుకాణదారులు అనుమతి లేకుండా బాణాసంచా నిలువచేసిన లేదా విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడుతాయి అని హెచ్చరించారు. బాణాసంచా నిలువ, అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను నిర్మూలించాలి

మార్కెట్ కమిటీ కార్యదర్శి పోలేపాక నిర్మల

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను నిర్మూలించి, పచ్చదనం కోసం శ్రమించాలని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల పిలుపునిచ్చారు. మేరా యువభారత్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా బుధవారం ఏనుమామల మార్కెట్ యార్డులో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, మేర యువభారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్ అని యువత తలుచుకుంటే భారతదేశం మొత్తం అనతి కాలంలోనే పరిశుభ్ర భారత్ గా మారుతుందన్నారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద రెండవ మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ బల్దియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజారెడ్డి హాజరై కూరగాయల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా పరిశుభ్రత పాటించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి దేవీలాల్ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, వాలీంటర్ వెల్దండ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ సమస్యలతో సతమతమవుతుందని జయశంకర భూపాలపల్లి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ తెలిపారు. బుధవారం హాస్టల్స్ సందర్శనకు వెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకులకు సమస్యలు ఎదురయ్యాయని యుఆర్ఎస్ హాస్టల్లో మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, స్నానం గదులు లేక విద్యార్థులు ఆరుబయటనే స్నానాలు చేస్తున్నారని, పడుకోవడానికి సరిపడ గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గదులకు తలుపులు కిటికీలు లేక దోమల తీవ్రత ఎక్కువగా ఉందని, వర్షం కురిసిన సమయంలో నీరు మొత్తం గదుల్లోకి చేరడంతో విద్యార్థులు రాత్రి సమయంలో నిద్ర పోలేని పరిస్థితి ఏర్పడిందని, ఉదయం పూట కోతులు గుంపు విద్యార్థులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు.విద్యార్థులకు డైనింగ్ హాలు లేక ఆరుబయటనే భోజనం చేసే పరిస్థితి ఉందని, విద్యార్థులకు తాగడానికి మంచినీరు సౌకర్యం లేదని అన్నారు. తక్షణమే యు ఆర్ ఎస్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన పోరాటాలు చేపడుతామని నేరెళ్ల జోసెఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజుల శివ, పోతుల పవన్, సాకేత్ రెడ్డి, గడ్డం సరూప, తదితరులు పాల్గొన్నారు.



వర్గీకరణ జరిగే వరకు నియామకాలు నిలిపివేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్

నవతెలంగాణ కాశిబుగ్గ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం బుధవారం గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ లేబర్ కాలనీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోవింద్ నరేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశాడన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరీలో 80శాతం పైగా టీచర్ ఉద్యోగాలు మాలలకే దక్కయన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప చేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్స్ తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఎందుకు కట్టుబడి లేడని ప్రశ్నించారు. తక్షణమే ఎస్సి వర్గీకరణ అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిరాహార దీక్షలు చేపట్టాలని అయన పిలుపునిచ్చారు. నవంబర్ 16న మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమై, నెల రోజులపాటు రాష్ట్రమంతా కొనసాగి డిసెంబర్ 21న లక్షలాదిమందితో హైదరాబాదులో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని నరేష్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు మంద కుమార్, బోర్ర బిక్షపతి, బొడ్డు దయాకర్, వేల్పుల సూరన్న, బుర్రి సతీష్, రాగళ్ల ఉపేందర్, కొయ్యడ మల్లేష్, మంద రాజు, బిర్రు మహేందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

నవతెలంగాణ - పర్వతగిరి



మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన మోడెం లసుమమ్మ ఇటీవల అనారోగ్యంతో మ తిచెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మ తిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమం లో బాల్లే రాజ గౌడ్, వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, వల్లందాస్ రంగయ్య, జుట్టుకొండ రాజు, నరకుడు రవీందర్, వల్లందాస్ నరసయ్య, వల్లందాస్ చిన్న రంగయ్య, రంగు కుమారస్వామి, బైరి ఎల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



దీపావళి తో మై భారత్ వార్షికోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం లోని మైభారత్ డిపా ర్ట్మెంట్ ఆదేశాల మేరకు మైభారత్ (మేరా యువభారత్) నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ అనే కార్యక్రమాన్ని ఈనెల అక్టోబర్ 28 నుంచి 30 వరకు చేపట్టినామని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 28 తారీఖున 500 మంది యువతతో వివిధ ట్రాఫిక్ కూడళ్లలో ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధ నలు, ప్రమాదాల నివారణపై అవగాహన చేపట్టడం జరిగిందని, 29న వరంగల్ ఏనుమాముల మార్కెట్, కూరగాయల మార్కెట్లలో స్వచ్ఛతా హి సేవ క్లీనింగ్ ప్రోగ్రామును ఏర్పాటు చేశామని తెలిపారు. దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ లోని సికేఎం హాస్పటల్ లో పర్యవేక్షకులు డాక్టర్ షర్మిల, ఎంజీఎం హాస్పిటల్ లో పర్యవేక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ మురళి ల ఆధ్వర్యంలో హాస్పిటల్ వాలంటరింగ్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసెప్షన్ కౌంటర్ వద్ద ఉన్న రోగులకు ఆసుపత్రిలో వివిధ సేవలను కనుగొనడంలో సహాయం చేయడం, నిరక్షరా స్యులైన రోగులకు సేవల గురించి సహాయం చేయడం, వ ద్ధాప్య రోగులకు వార్డుల గుండా వెళ్లడానికి సహాయం చేయడం, ఆసుపత్రిలోని మహిళా రోగులకు, వారి సహాయకులకు ఆహారం అందించడం వంటి సేవా కార్యమాలను చేపట్టి నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి, డిన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్ శ్రీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ జనరల్ సెక్రెటరీ గుజ్జునూరి మనోహర్, ఎన్ఎస్ఎస్ పబ్లికేషన్స్ ఆఫీసర్ పిట్టల శివమణి, నెహ్రూ యువ కేంద్ర సూపరిండెంట్ దేవీలాల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, వాలంటీర్లు వెల్దండి సురేష్, గాలి బిక్షపతి లు పాల్గొన్నారు.

మావోయిస్టు లేఖను ఖండిస్తున్నాం

భూపాలపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు

నవతెలంగాణ-మహదేవపూర్

దళిత బంధు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసినారు అని కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరున విడుదలైన ప్రకటనను ఖండిస్తున్నట్లు భూపాలపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త హరిబాబు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకటనలో పేర్కొన్న విషయం నిజమైతే పేర్లతో సహా ప్రకటించాలని పేర్లతో నిరూపించకపోతే ప్రకటన నకిలీదిగా భావించాల్సి వస్తుందని తెలిపారు. 1996 నుండి రాజకీయాల్లో ప్రారంభించిన 28 సంవత్సరాల జీవితంలో ఇప్పటివరకు లంచం తీసుకున్న దాఖలాలు లేవని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన నేను ఏనాడు ప్రజల వద్ద ఏమి ఆశించకుండా మంచి పేరు కోసం పనిచేశానను పేర్కొన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు.

గంగుల కమలాకర్‌ను పరామర్శించిన బిల్లా

నవతెలంగాణ - రాయపర్తి

రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాత మూర్తి లక్ష్మీ నర్సమ్మ దశదిన కర్మ సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాల్య మిత్రుడు కమలాకర్ కుటుంబం పెద్ద దిక్కున కోల్పోవడం బాధాకరం అన్నారు. ఆయనతోపాటు శ్రీనివాసరావు, మన్మోహన్ రెడ్డి, నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

ఏళ్లకాలం కోర్టుల చుట్టూ, జైలు జీవితం

నవతెలంగాణ - నెక్కొండ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం శ్రమించిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఇంటి స్థలంతోపాటు పింఛన్ లు మంజూరు చేయాలని ఉద్యమకారుడు, నెక్కొండ మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య కోరారు. ఉద్యమ కాలంలో 2012లో నమోదైన కేసు లో భాగంగా హనుమకొండ కోర్టుకు ఉద్యమకారులు నెక్కొండ మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య , సూరం రమేష్ రెడ్డి , తాత సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ మాదాసు రవి, దంతాల రవి, మాసం వెంకటేశ్వర్లు, కోరుకొండ యాకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ 2012 నుంచి ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమ కేసు కొట్టి వేయలేదని, కొన్నేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ, జైలు జీవితం అనుభవించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. బుధవారం కోర్టుకు హాజరైన తమకు విచారణ అనంతరం డిసెంబర్ 12కు వాయిదా వేసినట్లు చెప్పారు. ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పింఛన్ మంజూరీ చేసి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా: రేగొండ మండలం: పొనగాండ్ల గ్రామానికి చెందిన గాదం శ్రీకాంత్ రమ్య దంపతుల 40 రోజుల చిన్న బాబు కు బ్లడ్ ఇన్ఫెక్షన్ మరియు శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ హనుమకొండలోని అమ త ఆస్పత్రిలో జాయిన్ కావడం జరిగింది వీరిది నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహకారం కోరడంతో విషయం తెలుసుకున్న మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి హన్మకొండ లోని అమ త పిల్లల హాస్పిటల్ కు బుధవారం వెళ్లి వారి బాబు ఆరోగ్యం తెలుసుకొని వారికి 10,000 (పదివేల) రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందిలి అలాగే బాబుకు మెరుగైన వైద్యం దించాలని కోరారు.


నిరుపేదలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రేగొండ

నిరుపేదలకు బియ్యం పంపిణీ చేసిమానవత్వం చాటుకున్నారు రేగొండ ఎస్సై. మండలంలోని చెంచుపల్లి గ్రామంలో బుధవారం ఎస్సై సందీప్ కుమార్ చెంచు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందజేశారు. సుమారు 10 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం మహదేవపూర్, బొమ్మాపూర్, బెగళూరు అంబటిపల్లి గ్రామాల్లో బుధవారం పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మహాదేవపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ నాయకులు ఆనకారి ప్రకాష్ తారాచంద్ సుంకే మధు ఆయా గ్రామాల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

జీడికల్‌లో పోలీసు కళా జాగృతి



నవతెలంగాణ-లింగాలఘణపురం

జాగతి పోలీస్ కళ బందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం రాత్రి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడికల్లు గ్రామంలో బొడ్రాయి దగ్గర కొత్త చట్టాలను తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్కు మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు,చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లిదండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి లింగాలఘనపూర్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ ,కానిస్టేబుల్ ఆఫీసర్ నవీన్, కళాబృందం ఇంచార్జి నాగమణి , సభ్యులు, హెచ్‌సీ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, శ్రీనివాస్,నారాయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, ,గ్రామ ప్రజలు 300 మంది పాల్గొన్నారు.

పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజలు శాంతియుత వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ ప్రజలు బాణ సంచా విషయాల్లో తగు జాగ్రత్తలను తీసుకొని, ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా శాంతియుత వాతావరణంలో పండుగల జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. దీపాల వెలుగులో ప్రజలు తమ సంతోషాలను చూసుకున్నట్లే తమ వస్త్రాల విషయాలలో దీపాలకు దూరంగా ఉంటూ ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలను పాటించాలని ఈ సందర్భంగా మండల ప్రజలను కోరారు. బాణాసంచాల విషయాలలో శబ్ద కాలుష్యాన్ని వాతావరణం కాలుష్యం సంభవించే వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రతీ గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని చూచించారు. ఈ శిక్షణ కార్యక్రమములో పంచాయతీ రాజ్ ఏఈ, సెర్ప్ ఏపీఎం ప్రభాకర్, ఎన్యుమరేటర్ లు,సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో వారం రోజుల క్రితం బుచ్చిమల్ల ఎల్లయ్య కుమారుడు వరుణ్ ప్రమాదవశాత్తు బం డిపై నుండి పడిపోవడంతో కాలు విరి గింది. విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించాడు రెక్కాడితే గానే డొక్కాడని ఎల్లయ్య కుటుంబాన్ని ఆదుకున్న శివకుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇటికాల అభినయ్ చెవిటి శ్రీకాంత్ కొమ్ము ఐలయ్య కట్టమీద పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అశోక్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పూర్తయిన పనులకు నిధులు విడుదల చేసేందుకు దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, సానిటరీ లాంటి పనులు పూర్తి చేసినప్పటికీ నేటికీ నిధులు విడుదల చేయకపోవడం శోచనీయ మన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పూర్తయిన పనులకు 25 శాతం మాత్రమే నిధులు చెల్లించారని, పాఠశాలల్లో పనులు పూర్తయినప్పటికీ నిధులు చెల్లించడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

పేదల పక్షాన ఉద్యమించిన నేత ఓంకార్

నవతెలంగాణ-శాయంపేట

నిరుపేదల పక్షాన ఉద్యమించిన నేత ఎంసిపిఐ (యు) వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ అన్నారు. మండలంలోని వసంతాపూర్ గ్రామంలో బుధవారం ఓంకార్ 16వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఓంకార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎండి అష్రఫ్, మొకిలి రాజేందర్, ఎండి సర్దార్, ముప్పారపు శంకర్, గట్ల రాజిరెడ్డి, కిషన్, భుజంగరావు పాల్గొన్నారు.

పౌరహక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని విశ్వనాథపూర్ గ్రామంలో ఎస్సీ బస్తీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి, హక్కుల సాధనకు పాటు పడాలని సూచించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఐ జి.వేణు, డిటి సంధ్యారాణి, ఏఆర్ఐ రవీందర్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచకుండా అడ్డుకున్న బీఆర్ఎస్





నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ,విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలను పెంచాలన్న విజ్ఞప్తి కి, వ్యతిరేకంగా ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడి విద్యుత్ చార్జీలను పెంచకుండా విజయాన్ని సాధించింది. ఈఆర్సీపై ఒత్తిడి తెచ్చి సామాన్యులపై అధిక ధరల భారం మోపకుండా చూసిన నేపథ్యంలో, ఈ విజయాన్ని ప్రజలకు తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు సమావేశం నిర్వహించి ప్రజలకు ప్రతీక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, చెవుల కొమురయ్య, దేవేందర్ రావు, బాబురావు ,పోచయ్య, యాదవ్, రవి యాదవ్, గోపగాని తిరుపతి, బరిదుల రాజిరెడ్డి, శ్రీపతి సంపత్, రాజారెడ్డి, సుర సాంబరాజు, పాటి భగవాన్‌గౌడ్, బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్18,500 కోట్ల విద్యుత్ భారాన్నిఆపడంలో విజయం సాధించడంతో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సంబరాలలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. బాణాసంచా కాల్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, బైరి శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్, నాయకులు గాజె రాజేందర్, కరన్ బాబు, కిష్టయ్య, శ్యాంసుందర్ రెడ్డి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

హసన్‌పర్తి : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పోరాటంతోనే విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని హసన్ పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ అన్నారు.బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సంబరాలు నిర్వహించింది. ఈ సందర్భంగా రజినీ కుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రజలపై 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు వేయాలని చూడడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు వ్యవధిలోనే ప్రజలను అనేక రకాలుగా మభ్యపెడుతూ హింసించడం జరుగుతుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజు అతి తొందరలోనే ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, వల్లాల యాదగిరి, దికొండ భిక్షపతి, ఇమ్మడి రాజేందర్, గిన్నారపు రవీందర్, జన్ను కిషన్,ఆరెపల్లి శ్రావణ్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి,మల్లారెడ్డి, శరత్ కుమార్ కుమారస్వామి సారయ్య, ఉట్కూరి సారయ్య రవీందర్, బిల్లా రాజు, ప్రమోద్ చారి పాల్గొన్నారు.

దేవరుప్పుల : ఈఆర్సీ ప్రభుత్వ ప్రతిపాదనలు తిరస్కరించిన తరుణంలో ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్ ప్రభుత్వ మేడలు వంచేలా చేశారని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు నష్టం చేసే పనితప్ప మేలు జరిగే పరిస్థితి లేదని,విద్యుత్తు చార్జీల పెంపులో కేటీఆర్ డిమాండ్ కు సర్కార్ దిగొచ్చిందని మండల కేంద్రంలోని బీఆర్ఎస్‌కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు అన్నారు .ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య,ప్రధాన కార్యదర్శి చింత రవి,మండల పార్టీ ముఖ్య నాయకులు ఏల సుందర్,కారుపోతుల భిక్షపతి, కుతాటి నర్సింహులు,జోగు సోమనర్సయ్య,గండిపెల్లి యాకయ్య, ఆనంతోజు క్రిష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు .

7వ మండల మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

నవంబర్ 5న పోచన్నపేట గ్రామంలో జరు గు మండల 7వ మహాసభను జయప్రదం చే యాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేటలోని పోచన్నపేట గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన పోచన్నపేట గ్రామంలో జరుగు సీపీఐ(ఎం) 7వ మహాసభను జయప్రదం చేయాలని మం డల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సక్ర మంగా అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ గత ప్రభుత్వాన్ని విమర్శలు చే స్తూ కాలయాపన చేస్తుంది తప్ప ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో అమలు చేయడానికి పూనుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రైతులకి పూర్తి రుణమాఫీ చేసి అలాగే రైతులకు రైతు భరోసా ధరణి స మస్యలు ఇళ్లస్థలాలు అన్నిరకాల పింఛన్లు, విద్యా వైద్యం సమస్యలు పట్టించుకొని పరిష్కారం చే యాలన్నారు ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల సమస్యలపై భవిష్యత్తులో ప్రజా సమస్యలు తీసుకొని ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్మించడం కోసం ఈ మహాసభలో చర్చించుకొని పోరా టాలు ఉద్యమాలు భవిష్యత్తులో నిర్మిస్తామని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు సుం చు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు బండకింది బాల నారాయణ మినులాపురం ఎల్లయ్య రామగల అశోక్ బైరగోని బలరాములు తాడూరి వెంకటమ్మ తాడెం రాములు, రాజు, పర్వతం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

మతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన గణపాక సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మ తి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బలేరావ్ మనోహర్రావు మ తుని కుటుంబాన్ని కలిసి మ తి గల కారణాలు అడిగి తెలుసుకుని పరామర్శించి ఓదార్చారు. సూరమ్మ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం గ్రామసభ

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండలం అల్లంకనిపేట గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవ గ్రామసభ నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవ గ్రామ సభకు పలు శాఖల అధికారులు గైర్హాజరవ్వగా రెవిన్యు ఇన్స్పెక్టర్ హంస నరేందర్, కార్యదర్శి మధు, ఏఈఓ రఘు, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరితోపాటు అంగన్వాడి టీచర్లు మాత్రమే హాజరవడం గమనార్హం.

ధర్మ సమాజ పార్టీ కార్యకర్తల సమ్మేళనం

నవతెలంగాణ-నర్సంపేట

ధర్మ సమాజ పార్టీ కార్యకర్తల సమ్మేళనం జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షులు సంగాల శివకృష్ణ కోరారు. బుధవారం పట్టణంలోని వల్లబ్ నగర్‌లో మహా సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సదర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అణగారిన ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి ఐదు అంశాలపై ధర్మ సమాజ్ పార్టీ యుద్ధం చేయబోతుందన్నారు. నవంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చందు, చరణ్, అనిల్, రాజేశ్, బన్నీ, విల్సన్, క్రాంతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి చిన్నమ్మ మృతి

నవతెలంగాణ - పర్వతగిరి

హనుమకొండ రాంనగర్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నమ్మ బుధవారం మరణించింది. ఆమె అంత్యక్రియలు పద్మాక్షమ్మ గుట్ట వద్ద జరిగాయి. ఎర్రబెల్లితోపాటు అతని సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కలిసి పాల్గొన్నారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చాలరు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సురక్షిత దీపావళి ని జరుపుకోవాలి

తహశీల్దార్ టి వెంకటస్వామి

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రజలందరూ సురక్షిత దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పర్వతగిరి తహశీల్దార్ టి వెంకటస్వామి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు మరియు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే దీపావళి సందర్భంగా మండల ప్రజలకు హ దయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి రోజు లేదా మరుసటి రోజు ఎలాంటి ప్రమాదాలకు చోటులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, టపాసులు కాల్చుతున్నప్పుడు ముందు తగిన జాగ్రత్తలు తీసుకుని సంతోషాల దీపావళిని జరుపుకోవాలని కోరారు.

బాలికను తీసుకెళ్లిన ఘటనలో ఇద్దరి రిమాండ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలానికి చెందిన ఒక మహిళ తన కూతురు, 17 సంవత్సరాల అను ఆమె భూపాలపల్లి లోని హాస్టల్‌కి వెళ్తున్నానని చెప్పి ఈ నెల 7న ఇంటి నుండి వెళ్ళింది. ఇదిలా ఉండగా ఈ నెల 11న కూతురు చదువుకునే హాస్టల్ సిబ్బంది ఫోన్ చేసి మీ కూతురు హాస్టల్ కు రాలేదని తెలిపారు. దీంతో కంగారుపడిన ఆ మహిళ అదే రోజున మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి మహదేవపూర్ బస్టాండ్‌లో ఆ అమ్మాయి, వేరే వ్యక్తితో కనిపించడంతో పోలీసులు వెంటనే వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు, అమ్మాయి స్టేట్ మెంటును మహిళా కానిస్టేబుల్ చేత రికార్డు చేయించి, అమ్మాయిని వాళ్ళ తల్లిదండ్రులకు అప్పచెప్పారు. ఆ అబ్బాయిని విచారించగా అతను పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన లింగీ. రాజశేఖర్ అని, ఆ అమ్మాయిని తను చదివే కాలేజీలో పరిచయం చేసుకొని ప్రేమిస్తున్నానని మాయ మా టలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని ,నువ్వు లేకపోతే చచ్చిపోతానని బెది రించి ఆ అమ్మాయిని ఇంటి నుంచి తీసుకెళ్లాడు. తన మిత్రుడైన లెంకలగడ్డ గ్రామానికే చెందిన మడఎ బాపు సహాయంతో ఇంటి నుంచి తీసుకెళ్లాడు. అమ్మాయి రాజశేఖర్ ఇద్దరూ కలిసి దేవాలయాలు, సత్రాల లో తిరుగుతూ, తింటూ ఇన్ని రోజులు గడిపాడని తెలిపాడు. బాలికను అలా తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమైనందున పోలీసులు లింగి రాజశేఖర్ ను మరియు అతడికి సహకరించిన మడప.బాపును ఇద్దరిని అరెస్టు చేసి బుధవారం కోర్టు ముందు ప్రవేశపెట్టగా జడ్జి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు

దీపావళి ధరల 'బాంబ్'

గత ఏడాది కంటే 20 శాతం వరకు పెరిగిన టపాసుల రేట్లు

కేజీ సేల్, ఫ్యామిలీ ప్యాక్‌లతో ఆఫర్లు

భారీ అంచనాలతో దివాళీ క్రాకర్స్ స్టాల్స్

నవతెలంగాణ-వరంగల్/మల్హార్‌రావు

పల్లెల్లో,పట్టణాల్లో దీపావళి సందడి మొదలైంది.ఎక్కడ చూసినా క్రాకర్స్ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి. ధరలు పేలుతున్నాయని కొనుగోలుదారులు గగ్గోలుపెడుతున్నారు. గతంతో పోల్చితే ఈ ఏడాది 15 నుంచి 20 శాతం ధరలు పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. మార్కెట్లో కేజీ సేల్ అంటూ కొందరు వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుండగా, మరికొన్ని దుకాణాల్లో మాత్రం క్వాలిటీకే మేం ప్రాధాన్యత ఇస్తున్నాం.. ధరలు ఎక్కువైనా కస్టమర్స్ మమ్మల్ని ఆదరిస్తారని అంటున్నారు. కేజీ సేల్లో టపాసులను తేలికైనవి, బరువైనవి రెండు రకాలుగా విభజించి కేజీ రూ.450 నుంచి రూ.1200 వరకు అమ్ముతున్నారు. ఈ కేటగిరీలో గత ఏడాది సుమారు రూ.350 నుంచి రూ.900 వరకు లభించేవి. ఫ్యామిలీ ప్యాక్స్ అంటూ కొన్ని రకాల ప్యాకేజీలు అందుబాటులో ఉంటున్నాయి. ఒక్కో ప్యాక్ రూ.2,500 నుంచి రూ.6 వేల వరకు ధర పలుకుతోంది. బాంబులతో పాటు విద్యుత్ దీపాలు, మట్టి ప్రమిదలకు మార్కెట్లో డిమాండ్ నెలకొంది. కొత్త మోడల్ ఎస్ఈడీ విద్యుత్ సీరియల్ సెట్ దీపాలు ప్రత్యేక ఆఫర్లతో ఆన్లైన్లో అందుబా టులో ఉన్నాయి. చిన్నపిల్లలు కాల్చే తాళ్లు, మతాబులు,కాకరపువ్వొత్తులు, అగ్గిపెట్టెలు, ఇతర



రకాల వస్తువుల కంటే మార్కెట్లో 1000 వాలా నుంచి 10,000 వాలా వరకు, హైడ్రోజన్, లక్ష్మీ బాంబులు, తారాజువ్వలు, చిచ్చుబుడ్డీలు, బుల్లెట్ బాంబ్, మతాబులు, ఇతర వెలుగులు విరజిమ్మే రకాలు, పెద్ద శబ్ద వచ్చే రకాల బాంబులకు గిరాకీ ఉంటోందాని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఎమ్మార్పీకి కొంటే మోసపోతారు..

టపాసుల విషయంలో వాస్తవానికి వస్తువుల ప్యాకింగ్పై ఉన్న ఎమ్మార్పీ (గరిష్ట ధర) ధరలకు వినియోగదారులకు విక్రయించే ధరలకు ఏమాత్రం పొంతన ఉండటంలేదు. కొన్ని రకాల ప్యాక్లపై రూ. వేలల్లో ఎమ్మార్పీ ముద్రించినా ఆ ప్యాక్లు రూ. వందల్లోనే దొరుకుతున్నాయి. ఉదాహరణకు 10 థౌజండ్ వాలా ఎమ్మార్పీ సుమారుగా రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఉంటున్నాయి. అమ్మకానికి వచ్చేసరికి రూ.4,500 నుంచి రూ.8 వేలకు ఇస్తున్నారు. హైడ్రోజన్ బాంబుల (10 పీసెస్) బాక్సుపై ముద్రించిన ధర రూ.670 నుంచి రూ.950 వరకు ఉంటున్నా వీటిని మార్కెట్లో రూ.250 నుంచి రూ.350 మధ్యలో లభిస్తున్నాయి. ఎమ్మార్పీలో కనీసం 20 శాతం నుంచి 60 శాతం వరకు రాయితీపై అమ్ముతున్నారు.

బాంబులు కొనే పరిస్థితి కనిపిస్తలేదు : (వలుస కృష్ణ, కాశీబుగ్గ)



గతంలో రూ.5 వేల టపాసులు కొనేవాళ్ళం. ధరలు పెరగడంతో ఈసారి రూ. 8 వేల బాంబులు కొన్నాం. ఎనిమిది బాక్సులు వచ్చాయి . ఇక పిల్లలను వెంటబెట్టుకొని వెళ్లే వారి పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది ధర ఎక్కువ వద్దురా అంటే పిల్లలు అక్కడే పడి ఏడుస్తున్నారు దీంతో అప్పు చేసిన దీపావళి బాంబులు కొనే పరిస్థితి.

ధరలు చూసి ఇంటి దారి పడుతున్నాం : (సిద్దార్థ వరంగల్)



కాకర పుల్లలు చిన్న టపాసులు చిచ్చుబుడ్లు కొనుక్కుంటే చాలని రూ.1200 లు పట్టుకొని మార్కెట్ కి వచ్చినాము. కనీసం మూడు బాక్సులు కూడా రావడం లేదు. ఏదో నాలుగు రకాల టపాసులు కాల్చి పండుగ చేసుకుంటామని వచ్చాము. వీటి ధరలు చూసాక కొనుగోలు చేయకుండానే ఇంటి దారి పడుతున్నాం.

ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ఆయుర్వేద దినోత్సవం

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద జిల్లా పరిషత్ పాఠ శాలలో యోగా దినోత్సవంను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ అధ్యక్షతన జరిగిన ఆయుర్వేద ప్రత్యేకతపై సామాజిక కార్యకర్త బంక పాణిక్యరావు పలువురు, స్థానికులు ఆయుర్వేద విశిష్టత ను తెలియజేశారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రపంచ దేశాలు కూడా భారత దేశాన్ని చూసి యోగ విశిష్టత తెలుసుకొని ఇతర దేశాలు సైతం పాటిస్తున్నారని అన్నారు. 20 దేశాలలో మన ఆయుర్వేదం ఎగుమతి అయ్యిందని దేశ ప్రజలందరికీ ఇది గర్వకారణం అన్నారు. మెరుగైన మంచి సమాజ నిర్మాణంకోసం నేటి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ మోడేం కుమార స్వామి, మాజీ సర్పంచ్ రాయపురం కుమార్ స్వామి, వెంకట స్వామి, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు

మద్యం మత్తులో వాటర్ ట్యాంక్ ఎక్కి యువకుడి హల్‌చల్

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన ఓ యువకుడు భార్య కాపురానికి రావడం లేదంటూ మద్యం మత్తులో భూక్య గణేష్ (30)వాటర్ ట్యాంక్ ఎక్కి హల్చల్ చేశారు. తండావాసులు భయాందోళనకు గురయ్యారు యువకుడికి నచ్చజెప్పి వాటర్ ట్యాంక్ నుంచి దింపడంతో తండావాసులు ఊపిరి పీల్చుకున్నారు తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం భూక్య గణేష్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు భార్య కాపురానికి రాకపోవడంతో గతవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడని, భార్యాభర్తల మధ్య సయోధ్య లేక భార్య కాపురానికి రాకపోతే తన ఆత్మహత్యకు పాల్పడతానని విరక్తి చెంది మద్యం మత్తులో వాటర్ ట్యాంక్ ఎక్కాడు భార్యను వచ్చే విధంగా తాము ముందు ఉంటామని ఆత్మహత్య చేసుకోవద్దని నచ్చజెప్పి చివరకు థాంక్యూ నుంచి దింపారు మద్యం మత్తులో ఉన్న గణేష్ ట్యాంక్ నుంచి దిగడంతో తండావాసులు ఊపిరిపించుకున్నారు.




రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్

ఘనంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ములుగు మండలం ఇంచర్ల ఎమ్మార్ ఫంక్షన్ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా నూతన రైస్ మిల్లర్ల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడితో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ కి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, ప్రస్తుతం అసోసియేషన్ పరిస్థితి వెనుక బడి ఉన్నప్పటికీ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైస్ మిల్లర్ల పరిస్థితి అయోమయ వ్యవస్థలో ఉందని ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వానికి నిర్ణీత లక్ష్యాల మేరకు బియ్యాన్ని చెరవేస్తున్నామని తెలిపారు. తొందరలోనే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరుపుతామని తెలిపారు. అనంతరం రైస్ మిల్లర్ల నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు తోట సంపత్ కుమార్, హనంకొండ జిల్లా అధ్యక్షులు జగన్ రావు, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

చందా లక్ష్మీనారాయణ ఆశయాలు కొనసాగిస్తాం: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-తాడ్వాయి

చందా లక్ష్మీనారాయణ ఆశయాలు కొనసాగిస్తామని సీపీ ఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెం కట్‌రెడ్డి అన్నారు. మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో సీపీ ఐ(ఎం)పార్టీ నాయకుడు చందా లక్ష్మీనారాయణ మరణించాడు. ఆయన భౌతిక గాయానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో మందు కొట్టడానికి వెళ్లి బావి దగ్గర స్థానానికి దిగి బావిలో మరణించడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి సీపీఐ(ఎం) పార్టీ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.ఐదు లక్షల బీమా సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన తాడ్వాయి మండలంలోని పోడు భూముల పట్టాల కోసం, గిరిజన హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహించాడన్నారు. ఆయన ఆశయాన్ని కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి, మండల కమిటీ సభ్యులు ప్రభాకర్, అల్లం అశోక్, కొట్టెం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) లక్ష్యం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్‌ను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడిపల్లి శ్రీహరిలను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వేల్పుల రాజేశ్వరరావు, బండారు ముందు, రామాచారి, శాగంటి శ్రీనివాస్, పిన్ని రాము,గాంధసిరి యాకాంబ్రం, మంద విక్రమ్, ఉమేష్, ప్రశాంత్, మహేందర్, రాజు చారి, కిరణ్, బాలు , తదితరులు పాల్గొన్నారు.

గూడూరు:



రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడు తుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్‌లు అన్నారు. గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి, కేసముద్రం మండలాల్లో బుధవారం వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్‌ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. టీయూ డబ్ల్యూజే (ఐజేయు) గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య, మండల సహాయ కార్యదర్శి ఎండీ.యాకూబ్ అలీ, సదువాల వీరస్వామి, నవనీత్, వెంకటేష్, భూక్య నరసింహ, బానోత్ నరసింహ, రవీందర్, యాకుబ్ పాషా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు

నవతెలంగాణ-తాడ్వాయి/ములుగు

తెలంగాణ ఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) బి మల్హార్, ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని, భూపాలపల్లి జిల్లా ములుగు జిల్లా విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సాంకేతికతను జోడించి, సిబ్బందిని పెంచి "టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912" అని తెలిపారు. . విద్యుత్ వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈనెల 2న బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం హనుమకొండకు రాక

కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

స్థానిక సంస్థల రిజర్వేషన్ల కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం రానున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి పాల్గొననున్నట్లు తెలిపారు. నవంబర్ 2న ఉదయం 10 నుంచి ఉమ్మడి హనుమకొండ జిల్లాలైన వరంగల్, హన్మకొండ, ములుగు, భూపాలపల్లి మహబూబాబాద్, జనగామ జిల్లాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తారని వివరించారు. ములుగు జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను, తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ బృందానికి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

పది నెలల కాలంలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం




పీఆర్‌టీయూ వ్యవస్థాపకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత పది నెలల కాలంలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చూపారని పీఆర్‌టీయూ వ్యవస్థాపకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పీఆర్‌టీయూ వ్యవస్థాపకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్సీ వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత 2007లో నియోజకవర్గంలో మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ముందుకొస్తున్నటువంటి సమయంలో, మీరు ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్న ఓటును సద్వినియోగపరచుకునే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత పది నెలల కాలంలోనే భాషా పండితులు సుమారు 2800 మంది స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్‌ఎం పోస్టులను కొన్ని వేల అప్లికేషన్ 40,000 మంది టీచర్లకు పారదర్శకంగా బదిలీలు 2006కు ప్రైమరీ స్కూల్ పోస్టులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కొయ్యడ సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభను ఉద్దేశించి ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా తనపై నమ్మకం తో ఈబాధ్యతను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్య నారాయణలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కదులుతానని, అలిసిపోయిన ఉపాధ్యాయుల ఆశాదీపం అయిన పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సేవలను ఉపాధ్యాయులకు తెలియజేస్తూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షన్న గెలుపు కొరకై నిర్విరామంగా కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుల సంక్షేమమే ఊపిరిగా, శ్వాసగా, సైనికుడినై ముందుకు సాగుతానని, తనమీద నమ్మకంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇప్పటినుండి తన బాధ్యత మరింతగా పెరిగిందని ఆశిస్తూ, ములుగు జిల్లా పీఆర్‌టీయూఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ తన బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. ఈ ఏకగ్రీవ ఎన్నిక కార్యక్రమానికి పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోరిక రామన్ననాయక్, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఇర్సవడ్ల జగన్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా జనగాం బాబురావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంకిడి రవిని, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా రౌతు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు




మండలంలో భారీ ర్యాలీ.. పాల్గొన్న తుడుందెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘాల నాయకులు..

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా భారీ ర్యాలీ తీశారు. ఆదివాసి నత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ముందుగా గ్రామ ఆదివాసి మహిళ, పేరంటాలు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆదివాసి గ్రామ పెద్దలు మహిళా నాయకురాలు తుడుం దెబ్బ నేతలు, ఆదివాసి విద్యార్థి సంఘం నేతలు, ఆదివాసి వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ, ఆదివాసి విద్యార్థి, ఆదివాసి, మహిళ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల ఆరాధ్య దైవం, గోల్డ్ బొబ్బిలి పోరాటాల కృషి వల్లనే ఆదివాసీలకు భారత రాజ్యాంగంలో 5వ, 6వ షెడ్యూల్ భాగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/59, 1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వాలు చట్టాలను ఉల్లంఘిస్తూ నీరుగారుస్తున్నాయని ఆరోపించారు. కొమరం భీం లాంటి గిరిల్లా పోరాటాలు జరిపి ఆదివాసులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉద్యమాల్లోకి ఆదివాసి యువత మహిళలు విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలువునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామసభల ద్వారా ఎంపిక జరిపి ఆదివాసిలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోడెం బాబు, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుప్పల రవి, కార్యవర్గ సభ్యులు పులిసే బాలకృష్ణ, ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కోరనేపల్లి గణేష్, రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, రాష్ట్ర సలహాదారు రేగ నరేందర్‌కుమార్, రేగ కిరణ్, సిద్దబోయిన స్వామి, మహిపతి సంతోష్, తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు, కన్వీనర్ కొంచెం నారాయణ, ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు శోభన్ బాబు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, కార్యదర్శి యాలం విక్రమ్, ఆదివాసి నాయకులు కురుసం రవి పాయం గోపాల్, పాయం మానేశ్వర్‌రావు, పెనక సుగుణ, ఆదివాసి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆదివాసి మహిళలు, యువకులు, ఆదివాసి మేధావులు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పస్రా సీఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు మందులు సరఫరా చేయాలి

వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి

నవతెలంగాణ-ములుగు

దేశి శిక్షణ పొందిన డీలర్స్ తమ వద్దకు వచ్చిన రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, మందులు సరఫరా చేయాలని వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని ములుగు రైతు వేదికలో దేశి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి, ములుగు సిహెచ్ తేజోవతి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్. ఉమారెడ్డిలు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశి శిక్షణ కార్యక్రమంలో వివిధ మండల నుండి 80మంది డీలర్లకు 40 వారాలు శిక్షణ ఉంటుందని, ఈశిక్షణ లో డీలర్లకి వ్యవసాయం మీద పూర్తి అవగాహన కల్పించి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశి శిక్షణ పొందిన డీలర్స్ తమ వద్దకు వచ్చిన రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, మందులు సరఫరా చేయాలన్నారు. వాళ్ళకి పంటల మీద అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ములుగు ఏడీఏ వి.సురేష్‌కుమార్, ఎటురునాగారం ఏడీఏ చేరాలు, దేశి ఫెసిలిటేటర్ బి.స్వామి, మండల వ్యవసాయ అధికారులు బ్యాచ్-1, 2 డీలర్లు హాజరయ్యారు.



సమగ్ర సర్వే పై శిక్షణ తరగతులు

నవతెలంగాణ-మంగపేట:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే కోసం బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీవో బద్రు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏ ఏ అంశాలపై సర్వే చేయాలనే వివరాలను తెలియజేసేందుకు ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సుమారు 75 అంశాలపై ఈఇంటింటి సర్వే కొనసాగుతుందని అందులో భాగంగానే 121 మంది ఎన్యుమరేటర్లకు, 12 మంది సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో బద్రు తెలిపాడు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ ఎంపీవో కిషన్‌లు పాల్గొన్నారు.

షకీల్ పాషా ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-మంగపేట:



గత తొమ్మిది సంవత్సరాలుగా మంగపేట అటవీ క్షేత్రాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షకీల్ పాషా బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అటవీ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు ఉద్యోగ విరమణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఫారెస్ట్ డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు షకీల్ పాషాను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ షకీల్ పాషా తన 34 సంవత్సరాల సర్వీసులో పగలనక, రాత్రనక అటవీ రక్షణలో అలుపెరుగని సేవలు అందించాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందుతున్న షకీల్ పాషా మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది మంగపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ తోట రవీందర్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు కోలగట్ల నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్యుమరేటర్లు సూపర్‌వైజర్లకు శిక్షణ



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 1 నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా ములుగు మండలం పరిధిలో విధులు నిర్వహించే ఇన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో రామకృష్ణలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇనుమేరేటర్‌లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీటీచర్స్, వీవోఎలు, ఆశా కార్యకర్తలు నియమించబడినారాన్నారు. సర్వే రెండు విడతలుగా చేయడం జరుగుతుందని, మొదట నవంబర్ 1 నుండి 3 వరకు ఇనుమేరేషన్ బ్లాక్ లో వుండే ఇళ్ల జాబితాను తయారు చేయడం జరుగుతుందని, రెండవ విడతలో నవంబర్ 6 నుండి 18 వరకు వాస్తవ కుటుంబ సర్వే చేపట్టడం ద్వారా ములుగు మండలంలోని అన్ని కుటుంబాల యొక్క సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులాలకు సంబంధించిన సమాచారం సేకరించి కంప్యూటీకరణ చేపట్టుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ములుగు తహశీల్దార్ ఎన్.విజయభాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ రామకృష్ణలు తెలిపారు. ఈశిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రెయినర్స్ ములుగు మండల పంచాయితీ అధికారి ఎండి రహీముద్దీన్, ప్రభుత్వ ఉపాధ్యాయులు హమీద్, ఇతర శిక్షకులు, సూపర్ వైజర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్స్, ఐకేపీ వీఓఏలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

గనపాక సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ ప్రజల జీవితాలలో వెలుగులను నింపే విధంగా పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రకటిస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుధాకర్ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి, మంత్రి సీతక్కలకు రాష్ట్ర జిల్లా మండల నాయకులకు, ప్రజలకు సుధాకర్ ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలలో భాగంగా దీపావళి పండుగకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నారని, కుల,మత పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రజలు అందుకోనున్నారన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 3500 గృహాల నిర్మాణం గ్రామ సభలు నిర్వహించి పేదలను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సీతక్క పోరాట ఫలితమే ములుగు జిల్లాకు గిరిజన యూనివర్సిటీ మంజూరు అయిందని, గత ప్రభుత్వంలో గిరిజన యూనివర్సిటీకి భూమిని కేటాయించలేక పోయారని, కేవలం సీతక్క పది నెలల్లోనే చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా సీతక్క కృషితోనే ఏటూరునాగారం రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోనగాని సారయ్యగౌడ్, సీనియర్ నాయకులు చుక్క కొమురయ్య, యూత్ నాయకులు గజ్జెల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ/ములుగు



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ ఓటు హక్కు కల్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్, మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు బుధవారం తెలిపారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అలాంటి ఓటు హక్కును ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కల్పించి, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను విస్మరించడం సమంజసం కాదన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం విద్యారంగం పరిరక్షణ కోసం చట్ట సభల్లో ఉపాధ్యాయుల గలాన్ని వినిపించే ఉపాధ్యాయుల ప్రతినిధి అయిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీని ఎన్నుకోవడంలో మాకు అర్హత కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలంటూ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంచర్ల వీరభద్రం, అసోసియేట్ అధ్యక్షులు అడప రాజేందర్, జిల్లా నాయకులు పోతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయిదారులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు బాణసంచా విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పలు బాణసంచా విక్రయ దుకాణాలను ఎస్సై కమలాకర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విక్రయదారులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయ దుకాణాలు పెట్టుకున్నవారు, తప్పనిసరిగా లైసెన్సు పొంది ఉండాలని, షాపుల చుట్టుపక్కల ప్రాంతాల్లో, హోటళ్ల, బట్టల షాపులు లేని ప్రాంతాల్లో ఫైర్ వర్క్ షాప్‌లను పెట్టుకోవాలని తెలిపారు, ఫైర్ వర్క్‌షాపుల వద్ద ముందస్తు జాగ్రత్తగా ఇసుకను, డ్రమ్ములలో నీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. లైసెన్స్ పొందిన వారు పోలీస్, అగ్నిమాపక శాఖ వారి నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు.

వర్షంతో వణుకుతున్న రైతులు..




నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా వరి పంట సాగుచేసిన రైతులు అకాల వర్షంతో వనికిపోతున్నారు. బుధవారం మధ్యాహ్నం సాయంత్రం వరకు ఒక మోస్తరు వర్షం కురిసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలు నేల వాలిపోయాయి. వరి పంటను కోసిన రైతులు పారబోసిన గింజలు ఎక్కడ తడిచిపోతాయోనని వర్షంలో పోగు చేసుకోవడం కనిపించింది. మరో రెండు రోజులపాటు వర్షాలు ఉంటాయన్న వాతావరణ శాఖ ప్రకటనలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. రైతులను చెడగొట్టే ఈ వానలు ఎందుకు వస్తున్నాయోనని రైతులు ఉసురుమంటున్నారు. కోతకు సిద్ధంగా ఆరిన పంట పొలాలు మళ్లీ వర్షం పడడంతో బురదమయమయ్యాయి. పంట పొలాలు ఆరేందుకు కోసేందుకు మరికొంత సమయం వెచ్చించాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. ఇప్పటికే రకరకాల తెగుళ్ల తో దిగుబడి తగ్గిపోతుందన్న రైతులకు ఈవర్షం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఈవర్షం నుండి గట్టెక్కడం ఎలా అని రైతులు ఆలోచిస్తున్నారు. ఎండిన పొలాలను కోసేందుకు తక్కువ సమయం పడుతుంది. తడిసిన పొలాలను కోసేందుకు ఎక్కువ సమయం పడుతుంది. వర్షం వల్ల వరి పంట కోసేందుకు కూడా ఎక్కువ సమయం పట్టడం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతుందని రైతులు అంటున్నారు.

వరి ధాన్యం అక్రమ రవాణ అరికట్టాలి

నవతెలంగాణ-వాజేడు:

ములుగు జిల్లా వాజేడు మండలం చేరకూరు గ్రామంలో గల అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి.రాంపతి, వాజేడు మండలం తహసీల్దార్ డివిబి ప్రసాద్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్‌లో రెవెన్యూ వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల నుండి నియమించబడిన సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వరి ధాన్యంకు సంబంధించిన వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని, సరైన పత్రాలు ఉంటేనే అనుమతించాలని, లేనిచో అట్టి వాహనాలను సీజ్ చేసి వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే సీఎంఆర్ బియ్యం, పీడీఎస్ బియ్యం వాహనాలను తనిఖీ చేసి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. పీడీఎస్ బియ్యం రాక పోకల వాహనాలను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా చెక్ పోస్ట్‌లో వాహనాలు రాకపోకల సమాచారాన్ని ఒక రిజిస్టర్‌లో నమోదు చేసి జిల్లా పౌరసరఫరాల అధికారికి నిరంతరం సమాచారం ఇవ్వాలన్నారు.



బిజినెస్

ఎగిసిన బంగారం దిగుమతులు

- ఆరు నెలల్లో 27 బిలియన్లకు చేరిక
- ఆర్‌బీఐ వద్ద పెరిగిన నిల్వలు



ముంబయి : భారతదేశ బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో ఏకంగా 21.78 శాతం పెరిగి 27 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.23 లక్షల కోట్లు) విలువ చేసే పసిడి దిగుమతులు చోటు చేసుకున్నాయి. 2023-24లో ఇదే ఆరు నెలల కాలంలో 22.25 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. అమాంతం పెరిగిన దిగుమతులు భారత కరెంట్ ఖాతా లోటును మరింత పెంచనున్నాయి. గడిచిన ఆరు నెలల్లో వెండి దిగుమతులు కూడా భారీగానే 376.41 శాతం పెరిగి 2.3 బిలియన్లకు చేరాయి. 2023-24 ఇదే కాలంలో 480.65 మిలియన్ డాలర్ల దిగుమతుల చోటు చేసుకున్నాయి. పండుగల డిమాండ్ పసిడి, వెండి దిగుమతుల పెరుగుదలకు దోహదపడుతుందని పరిశ్రమల నిపుణుడు తెలిపారు.

దేశంలోని మొత్తం పసిడి దిగుమతుల్లో 40 శాతం వాటా స్విట్జర్లాండ్ నుంచి రావడం గమనార్హం. యుఎఇ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున దిగుమతుల జరిగాయి. ప్రపంచంలో అత్యధిక బంగారం దిగుమతుల్లో చైనా అగ్రస్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. బంగారం దిగుమతులు భారీగా పెరగడంతో 2024-25 ప్రథమార్ధంలో భారత వాణిజ్య లోటు (ఎగమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) 137.44 బిలియన్ డాలర్లకు ఎగిసింది. గతేడాది ఇదే సమయంలో 119.24 బిలియన్ల లోటు చోటు చేసుకుంది. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో అభరణాల ఎగుమతులు 10.89 శాతం తగ్గి 13.91 బిలియన్లుగా నమోదవడంతో.. ఈ రంగం వాణిజ్య లోటు 9.7 బిలియన్లకు పెరిగింది. బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో ఈ రంగం దిగుమతులు మరింత పెరిగాయి.

ఆర్‌బీఐ వద్ద 855 మెట్రిక్ టన్నుల పసిడి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. 2024 మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయని ఆర్‌బీఐ తన నివేదికలో తెలిపింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల చొప్పున నిల్వ ఉంది. మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో తమ వద్ద ఉందని వెల్లడించింది. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా 8.15 శాతంగా ఉండగా.. సెప్టెంబర్ చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది.

కాస్ట్రోల్ ఇండియా ఎండీగా కేదార్ లేలే



హైదరాబాద్: ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు అయిన క్యాస్ట్రోల్ ఇండియా నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా కేదార్ లేలే నియమితులయ్యారు. నవంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారని ఆ కంపెనీ తెలిపింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్)లో రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత కేదార్ కాస్ట్రోల్‌లో చేరారు. హెచ్‌యూఎల్‌లో ఆయన చివరిగా కంపెనీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. దక్షిణాసియాలోని సేల్స్ అండ్ కస్టమర్ డెవ లప్‌మెంట్‌కు బాధ్యత వహించారు. సంస్థను వృద్ధిలో నడిపించడంలో అతని అపార అనుభవం తమ సంస్థకు కలిసి రానుందని కాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ చైర్మెన్ రాకేష్ మఖిజా పేర్కొన్నారు.

బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

సెన్సెక్స్ 427 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.

అమృతాంజన్ కార్యకలపాల విస్తరణ

హైదరాబాద్ : హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ రంగంలోని అమృతాంజన్ హెల్త్‌కేర్ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. ఈ కొత్త స్టోర్ కంపెనీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆ కంపెనీ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎస్ శంభు ప్రసాద్ తెలిపారు. ఇది తమ వినియోగదారులకు తమ నమ్మకమైన శ్రేణీ ఉత్పత్తులను తీసుకురావాలనే నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలోనూ కొత్త స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.

అమేజాన్ ఫ్రెష్ లో దీపావళి సూపర్ వేల్యూ డేస్

బెంగళూరు: దీపాల పండగ నేపథ్యంలో, అమేజాన్ ఫ్రెష్ 1 నుండి 7 నవంబర్ 2024 వరకు ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్ని అందిస్తోంది. వివిధ ఆదాలతో గొప్ప డీల్స్ అందిస్తోంది. సంప్రదాయబద్ధమైన మిఠాయిలు, తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, మిఠాయిలు, నిత్యావసరాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45% వరకు తగ్గింపును అందిస్తోంది. సమయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశీర్వాద్ బికాజీ, పార్లే, దావత్, టాటా సంపన్, డెట్టాల్ వంటి నమ్మకమైన బ్రాండ్స్ కోసం అమేజాన్ ఫ్రెష్పై షాపింగ్ చేసి సులభంగా సంబరాలు చేసుకోవచ్చు. ప్రైమ్ సభ్యులు అమేజాన్ ఫ్రెష్ ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్తో అతుల్యమైన ఆదాల ప్రయోజనాలను అత్యధికంగా పొందవచ్చు. ఇప్పటికే ప్రైమ్ కస్టమర్లుగా ఉన్న వారు 45% వరకు తగ్గింపును, ఫ్లాట్ రూ.300 క్యాష్ బాక్కు, ఉచిత డెలివరీలు, పండ్లు, కూరగాయలపై అదనంగా రూ.50 క్యాష్ బాక్ 1 నుండి 3 నవంబర్ వరకు పొందవచ్చు.

రైతులకు గోద్రెజ్ రాషిన్బాన్ భరోసా



హైదరాబాద్: మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున, మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్బాన్ సమయం అని జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ - సీఈఓ ఎన్ కె రాజవేలు పేర్కొన్నారు. పురుగుమందుల అశాస్త్రీయ కలయికలు పంటలను, పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది పంట దిగుబడిని ప్రభావితం చేయడమే కాకుండా వారి పొలాల సున్నితమైన పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను రాషినా బ్న్ పరిష్కరిస్తుంది. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్బన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒక సారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ (హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది.

మెరిల్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని

అహ్మాదాబాద్ : గ్లోబల్ మెడ్‌టెక్ కంపెనీ మెరిల్ పీఎల్ఐ పథకం కింద ఏర్పాటు చేసిన అధునాతన తయారీ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. వాపిలోని మెరిల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని సహా ఆ రాష్ట్ర సిఎం భూపేందర్‌భాయ్ పటేల్ హాజరయ్యారని ఆ కంపెనీ తెలిపింది. భారత్‌లో ఇప్పటి వరకు రూ.1,400 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామని మెరిల్ తెలిపింది.

హారిస్ వైపే భారతీయ అమెరికన్ల మొగ్గు

- 2020తో పోలిస్తే తగ్గిన మద్దతు
- తాజా సర్వేలో వెల్లడి



వాషింగ్టన్ : డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. 61 శాతం మంది హారిస్‌కే ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 31 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. యుగవ్‌తో కలిసి కార్నేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నిర్వహించిన ఇండియన్ అమెరికన్ యాటిట్యూడ్స్ సర్వే (ఐఎఎఎస్) 2024లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వివరాలను సోమవారం ప్రచురించారు. అయితే డెమోక్రాట్లకు ఆందోళన కలిగించే అంశాలు కూడా కొన్ని వున్నాయి.

2020తో పోలిస్తే డెమోక్రటిక్ అభ్యర్థికి భారతీయ అమెరికన్ల మద్దతు కొంచెం తగ్గిందనే చెప్పాల్సి వస్తుందని సర్వే పేర్కొంటోంది. ఆనాడు 68శాతం మంది జో బైడెన్‌కు మద్దతిచ్చారు. ఇప్పుడు డెమోక్రటిక్ పార్టీకి మద్దతు 61 శాతానికి పడిపోయింది. అలాగే నాలుగేళ్ళ నాడు ట్రంప్‌కు 22 శాతమే మద్దతు రాగా, ఇప్పుడు అది 31 శాతానికి పెరిగింది. తాము డెమోక్రాట్లమని చెప్పుకునే ఇండియన్ అమెరికన్స్ సంఖ్య కూడా 56 శాతం నండి 47 శాతానికి క్షీణించింది. అలాగే డెమోక్రాట్లవైపు మొగ్గుచూపే వారి సంఖ్య కూడా 66 శాతం నుండి 57 శాతానికి పడిపోయింది.

40 ఏళ్లలోపు వయస్సు వున్న ఇండియన్ అమెరికన్ పురుషుల్లో 48 శాతం మంది ట్రంప్‌తో వున్నారు. హారిస్ వైపు 44 శాతం మందే వున్నారు. అమెరికా ఎన్నికల చరిత్రలో రిపబ్లికన్ అభ్యర్థికి యువ భారతీయ పురుషులు మద్దతు పెరగడం ఇదే మొట్టమొదటిసారి. భారత్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చుకుంటే అమెరికాలో జన్మించిన భారతీయ సంతతి వర్గాల్లో కూడా ట్రంప్‌కే మద్దతు ఎక్కువగా వుంది.

ఇండియన్ అమెరికన్ ఓటర్లలో దేశ ఆర్థిక పరిస్థితుల పట్ల ఆందోళనల తర్వాత రెండో ప్రధానమైన అంశంగా అబార్షన్ హక్కులు వుంది. డెమోక్రటిక్ పార్టీ కీలక ప్రచారంశం కూడా ఇదే. ట్రంప్‌కు వున్న మద్దతుతో పోల్చుకుంటే అన్ని వయస్సుల మహిళా ఓటర్లు కూడా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారని సర్వే వెల్లడిస్తోంది. అలాగే పురుషుల్లో కూడా ఈ చీలిక కనిపిస్తోంది. వృద్ధులైన ఓటర్లు హారిస్‌కే మద్దతిస్తున్నారు. నాలుగేళ్ళనాటితో పోల్చుకుంటే దేశీ ఓటర్లు కూడా ఎక్కువమంది వామపక్షం వైపు మొగ్గు చూపుతున్నారు.

జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీకి చెందిన దేవేష్ కపూర్, కార్నేజ్ ఎండోమెంట్‌కి చెందిన మిలాన్ వైష్ణవ్, అమెరికన్ యూనివర్శిటీకి చెందిన సుమిత్రా బదరినాథన్‌లు ఈ సర్వే నిర్వహించారు. సెప్టెంబరు రెండో వారం నుండి అక్టోబరు రెండో వారం వరకు 714 మంది ఇండియన్ అమెరికన్‌లను వీరు సర్వే చేశారు. 2020లో కూడా ఇదే రీతిలో సర్వే జరిగింది. ఇండియన్ అమెరికన్స్‌లో రాజకీయ, సామాజిక వైఖరులను పరిశీలించే రీతిలో జరిగిన మొట్టమొదటి సర్వే అది. హారిస్‌కు మద్దతిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఆఫ్రికన్ అమెరికన్స్ వున్నారు. వీరు 77 శాతంగా వున్నారు. ఆ తర్వాత ఇండియన్ అమెరికన్స్ 61 శాతంగా వున్నారు. 58 శాతం మంది హిస్పానిక్స్, 41 శాతంమంది శ్వేత జాతీయుల మద్దతు హారిస్‌కు వుంది. అలాగే వామపక్ష భావజాలం వైపు మొగ్గు చూపుతున్న వారిలో హారిస్‌కు మద్దతిచ్చే వారి సంఖ్య 47 నుండి 55 శాతానికి పెరిగింది.

దేశవ్యాప్తంగా 52లక్షల మంది భారతీయ మూలాలు కలిగిన వారు అమెరికాలో వున్నారు. వారిలో 26లక్షల మంది అమెరికన్ పౌరులు గానే సర్వే అంచనా వేసింది. అమెరికాలో రెండో అతిపెద్ద వలస సమూహంగా ఇండియన్ అమెరికన్స్ వున్నారు. మొదటి స్థానం మెక్సికన్ అమెరికన్స్. ఈ నేపథ్యంలో ఇండియన్ అమెరికన్స్ కీలకమైన ఓటింగ్ సమూహంగా మారారు. వీరిలో 96శాతంమంది ఓటర్లే. వారి ప్రధాన ఆదాయం వార్షికంగా 1,53,000 డాలర్లుగా వుంది. అంటే జాతీయ సగటుకన్నా రెట్టింపు అని సర్వే పేర్కొంది. వారి రాజకీయ ప్రభావం కూడా పరిగణనలోకి తీసకునే రీతిలోనే వుంది. హారిస్ నామినేషన్ సమయంలో ఆ అంశం బాగా కనిపించింది. ఆర్థిక, వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో కూడా వీరు వుండడంతో ప్రజా జీవనంలో వారి ప్రాబల్యం ఎక్కువగానే వుంది. పైగా డోలాయమానం అధికంగా వుండే రాష్ట్రాల్లో వీరు ప్రధానంగా వుండడం మరో కీలకాంశం.

భారత్‌లో ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితి : జైరాం రమేష్

న్యూఢిల్లీ : భారత్ చాలా సంవత్సరాలుగా అత్యంత ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితిలో ఉందని కాంగ్రెస్ పేర్కొంది. వేతనాల్లో అనిశ్చితి, ద్రవ్యోల్బణం మరియు అసమానతలు దేశంలో వినియోగ వృద్ధిని దెబ్బతీస్తున్నాయని తెలిపింది. ఈ చెక్‌పాయింట్లను సీరియస్‌గా తీసుకోకుంటే రాబోయే సంవత్సరాలలో వృద్ధిని అడ్డుకుంటాయని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ పేర్కొన్నారు.

గత మూడు దశాబ్దాలుగా భారతదేశ వృద్ధి వినియోగ వృద్ధిలో పెరుగుదల ఉందని, కోట్లాది కుటుంబాలు పేదరికాన్ని అధిగమించి మధ్యతరగతిలోకి ప్రవేశించారని అన్నారు. కొత్తగా ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, ఆస్తులను పొందగలరు అని అన్నారు. ఇది ఆర్థిక వృద్ధికి నిదర్శనమని, వేగంగా అభివృద్ధి చెందుతున్న, దాని లాభాలను విస్తృతంగా పంపిణీ చేస్తుందని చెప్పారు.

అయితే గత పదేళ్లలో, భారతదేశ వినియోగ కథ ఇప్పుడు తిరోగమనంలో ఉందని, భారత ఆర్థికవ్యవస్థకు అతిపెద్ద అడ్డంకులుగా మారాయని అన్నారు. భారతదేశంలో మధ్యతరగతి కుచించుకు పోతుందని అన్నారు. ఆర్థిక వృద్ధి క్షీణించడానికి వేతనాల్లో స్తబ్దత, అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలని పేర్కొన్నారు. ఇటీవల విడుదల చేసిన పరిశ్రమల వార్షిక అధ్యయనం (ఎఎస్ఐ) 2022-2023 ప్రభుత్వ అధికారిక గణాంకాలతో పాటు పలు సర్వేలు పేర్కొంటున్నాయని అన్నారు. కార్మికులు పది సంవత్సరాల క్రితం కంటే ఈ రోజు తక్కువ కొనుగోలు చేయగలుగుతున్నారని స్పష్టమైన ఆధారాలు చూపుతున్నాయని అన్నారు.

ఈ వేతనాల్లో స్తబ్దత భారత్‌లోని కార్మికుల ఉత్పాదకత క్షీణతకు కారణం కావచ్చు. కార్మిక ఉత్పాదకత పడిపోవడం, నిజమైన వేతనాలు స్తబ్దుగా ఉండటంతో కుటుంబాల వినియోగానికి అతి తక్కువ ఆదాయన్ని వెచ్చిస్తారని అన్నారు.

2015లో ఓ సాధారణ వ్యక్తి రూ.100ను కొనుగోళ్లకు వెచ్చిస్తే.. దానిలో 18 శాతం పరిశ్రమల యజమానికి చెల్లించేవాడు. కానీ నేడు. అదే యజమానికి లాభాలలో రూ.36 చెల్లిస్తున్నాడని అన్నారు. వస్తువుల మరియు సేవల ధరల్లో తీవ్రమైన పెరుగుదల కొనుగోళ్లను పెంచే సామాన్యుని సామర్థ్యాన్ని, ప్రత్యేకించి స్తబ్దుగా ఉన్న వేతనాలను తగ్గించిందని అన్నారు.

ఆర్థిక వృద్ధికి ప్రధాన సూచిక అయిన గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల అమ్మకాలు 2018తో పోలిస్తే తక్కువగానే ఉన్నాయని అన్నారు.



దీపావళికి పటాకులు పేల్చొద్దు : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి పటాకులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం... మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు.

ఫ్రెంచ్ రాయబారి ఫోన్ దొంగతనం

- నలుగురు అరెస్టు

న్యూఢిల్లీ : ఫ్రెంచ్ రాయబారి డాక్టర్ థియరీ మౌథౌ మొబైల్ ఫోన్ దొంగిలించిన కేసులో నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. భారత్ పర్యటనకు వచ్చిన డాక్టర్ మౌథౌ, అతని భార్య ఈ నెల 20న ఢిల్లీలోని చాందినీ చౌక్ ప్రాంతంలో జైన్ మందిర్ సమీపంలో దీపావళి మార్కెట్‌ను పరిశీలిస్తున్న సమయంలో మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు. కాగా, తన ఫోన్ పోగొట్టుకున్నట్లు డాక్టర్ మౌథౌ ఇ- ఫిర్యాదు దాఖలు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు... ఆ ప్రాంతంలోని సిసిటీవీ ఫుటేజీ సహాయంతో నలుగురుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితులనుంచి దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నం

- ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా

ఐరాస : తమ భూభాగం నుండి పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నిస్తోందని ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం చేస్తోందని పునరుద్ఘాటించా రు.ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడా రు. "ఈ రోజు, పాలస్తీనియన్ల మారణహోమం ముగింపుకు మార్గంగా కనిపిస్తోంది. పాలస్తీనియన్లను, వారి గుర్తింపును భూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడం లేదా నిర్మూలించడం ఇజ్రాయిల్ చట్టవిరుద్ధంగా, బహిరంగంగా కోరుకుంటోంది" అని అన్నారు. గాజాలో ప్రజలకు సాయమందించే ఐక్యరాజ్య సమితి ప్రధాన సంస్థ కార్యకలాపా లకు ముప్పు వాటిల్లేలా ఇజ్రాయిల్ సోమ వారం రెండు చట్టాలను ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి చట్టం ప్రకారం పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐరాస సంస్థ యుఎన్ఆర్‌డబ్ల్యుఎపై నిషేధం విధించారు.ఇజ్రాయిల్ భూభాగంలో ఎలాంటి చర్యలు లేదా సేవలు నిర్వహించరాదు. రెండో చట్టం కింద దానితో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాల్సి వుంటుంది. గాజాపై ఇజ్రాయిల్ మారణహోమంలో ఇప్పటివరకు 43,050 మంది మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు.

2013 భూ సేకరణ చట్ట ప్రకారం కూలీలకూ పరిహారమివ్వాలి

నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్

నిమ్జ్ భూ బాధితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, దీన్ని కూలీలకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ఆర్డీవో, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో, పరిపాలనా అధికారి వంశీకృష్ణ, నిమ్జ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కూలీలందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిమ్జ్ పరిధిలో పునరావాసం కల్పించాలన్నారు. కూలీలకు న్యాయం చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పలు దఫాలుగా విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో కేసులు వేయగా.. కూలీలకు పునరావాసం కల్పించాలని కోర్టు ఆదేశాలివ్వగా, దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అంగీకరించిందన్నారు. కాగా ప్రస్తుతం పరిశ్రమలు పెట్టడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతు న్నాయని.. కోర్టు ఆదేశాల ప్రకారం ముందు కూలీలకు పునరావాసం కల్పించిన తర్వాతనే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కూలీలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్నారు. వెంటనే దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. శంకర్, మనోహర్, జయమ్మ, బలప్ప,

వజ్రాల వ్యాపారి సాఫ్జీ ఇంట్లో

పెండ్లికి ప్రధాని మోడీ



అహ్మదాబాద్ : గుజరాత్ వజ్రాల వ్యాపారి ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీపావళి సమయంలో తమ వద్ద పని చేసే ఉద్యోగులకు భారీగా కానుకలు ఇచ్చే వజ్రాల వ్యాపారి సాఫ్జీ ధోలాకియా కుమారుడు ద్రవ్య ధోలాకియా వివాహం ఇటీవల జరిగింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని మోడీ వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ద్రవ్య, జాన్వి వివాహ బంధంతో ఒక్కటైన సందర్భంగా ప్రధాని హాజరుకావడం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం' అని సాఫ్జీ ఒక వీడియోను పోస్టు చేశారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా దుధాలా గ్రామంలో 1962 ఏప్రిల్ 12న ఓ రైతు కుటుంబంలో జన్మించిన సాఫ్జీ ధోలాకియా

చిన్నప్పటి నుంచి చదువు అంతంత మాత్రమే. అందుకే 13 ఏళ్ల వయసులో 4వ తరగతితోనే చదువు ఆపేశారు. తన మేనమామ దగ్గర వజ్రాల పాలిషింగ్ వర్క్ నేర్చుకున్న ఆయన.. వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు. 1992లో ముంబయిలో శ్రీ హరికష్ణ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వజ్రాల ఎగుమతులను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత వెనక్కి చూసుకునే అవసరం రాలేదు. ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తూ ఆయన విశేష ప్రాచుర్యం చూరగొన్న సంగతి తెలిసిందే. ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందజేసింది.

సల్మాన్‌కు మళ్లీ బెదిరింపులు

- రూ.2 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరిక



ముంబయి: బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే.. సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే తరహాలో ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని ఆగంతకులు పంపిన సందేశంలో బెదిరించారు. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. 'నేను కావాలని బెదిరింపులకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి" అని పేర్కొన్నాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార్ఖండ్ పోలీసుల సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

కాగా కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

ట్రుడోకు మిత్రపక్షం నుంచి ఎదురుదెబ్బ

- ప్రతిపక్షంతో జట్టుకట్టిన క్యూబెక్ పార్టీ



ఒట్టావా : కెనడా పార్లమెంటు ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షం నుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురైంది. తాజాగా క్యూబెక్ పార్టీ ప్రతిపక్షంతో జట్టుకట్టింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. వృద్ధుల భద్రత కోసం తాము చేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని క్యూబెక్ పార్టీ ఆరోపిస్తోంది. దీంతో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసమే ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. 'వద్ధుల భద్రత కోసం వారికి చెల్లింపులను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. దానికి గడువు కూడా విధించాం. కానీ, దాన్ని నెరవేర్చడంలో విఫలమైంది' అని క్యూబెక్ పార్టీ నేత ఒకరు పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లో 338 స్థానాలు ఉండగా.. ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే.. ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ట్రూడో రాజీనామా చేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి భాగస్వామ్య పక్షమైన క్యూబెక్ పార్టీ తీసుకున్న నిర్ణయం మరింత సవాలుగా మారింది.

ఏపీ భవన్ రీ డెవలప్‌మెంట్ డిజైన్లకు టెండర్లు ఆహ్వానం

- నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో నూతన ఏపీ భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర విభజన తరువాత ఢిల్లీ ఎపి భవన్ విభజన చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో డిజైన్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్ మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఎపి భవన్ నిర్మాణానికి డిజైన్లు కోరింది. ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్'ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్‌లో రహదారులు, భవనాలశాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఈ స్పష్టం చేసింది.

ఢిల్లీలో దిగజారిన వాయుకాలుష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యత పడిపోయింది. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎక్యూఐ 300 పైనే నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్‌లో 351, బవానాలో 319, అశోక్ విహార్ ప్రాంతంలో 351, వాజీపూర్‌లో 327గా ఎక్యూఐ నమోదైంది. అయా నగర్‌లో 290 వద్ద ఎక్యూఐ నమోదైంది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

1400 మంది ఉద్యోగులపై వీసా వేటు

వాషింగ్టన్ : డిజిటల్ చెల్లింపుల సంస్థ 'వీసా' ఈఏడాది చివరినాటికి 1400 మంది ఉద్యోగులను, కాంట్రాక్టర్లను తొలగించాలని యోచిస్తోంది. అంతర్జాతీయ వ్యాపార క్రమబద్ధీకరణలో భాగంగా తొలగింపులు చేపడుతున్నట్లు మంగళవారం వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో పేర్కొంది. సాంకేతిక స్థానంలో దాదాపు వెయ్యికిపైగా కోతలు ఉండే అవకాశం ఉందని సంబంధిత వ్యక్తి పేర్కొన్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇతర తొలగింపులు వీసా వ్యాపార అమ్మకాలు మరియు భాగస్వామ్య ఉద్యోగులపై ఉండనున్నట్లు నివేదిక తెలిపింది. గతేడాది ఆర్థిక సవంత్సరం చివరలో వీసా 28,800 మంది ఉద్యోగులను నియమించుకుంది.